Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శుక్రవారం, జూన్ 20, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## నాలుగు రోజుల పాటు రాష్ట్రంలో వర్షాలు

రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. శుక్రవారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాద్రాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు అక్కడక్కడ వీచే అవకాశం వాతావరణ కేంద్రం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దీంతో పాటుగా మరో మూడు రోజుల పాటు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది.

# తెరపైకి ఇచ్ఛంపల్లి-సాగర్

## కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ ముందు సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ ప్రతిపాదన

- గోదావరి జలాలను వినియోగించాలనుకుంటే దీనిపై చర్చకు సిద్ధమని వెల్లడి
- గతంలో ఈ అనుసంధాన ప్రాజెక్టును ప్రతిపాదించిన కేంద్రం
- 15.8 టీఎంసీల సామర్థ్యంతో ఇచ్ఛంపల్లి వద్ద బరాజ్ నిర్మాణానికి ప్రణాళిక
- రోజుకు 2.2 టీఎంసీల నీటిని సాగర్‌కు మళ్లించేలా ఎన్‌డబ్ల్యూడీఏ డీపీఆర్
- ఏపీ చేపట్టిన 'బనకచర్ల'ను వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో తాజాగా ఈ ప్రాజెక్టును ముందుకు తెచ్చిన తెలంగాణ



న్యూఢిల్లీ: గోదావరి వరద జలాలను కృష్ణా బేసిన్‌కు తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ చేపట్టిన పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును పూర్తిగా వ్యతిరేకిస్తున్న తెలంగాణ.. గతంలో కేంద్రం ప్రతిపాదించిన ఇచ్ఛంపల్లి-నాగార్జునసాగర్ అనుసంధాన ప్రక్రియను మళ్లీ తెరపైకి తెచ్చింది. గోదావరి జలాలను వినియోగించదలిస్తే కేంద్రం సాయమందించే ఇచ్ఛంపల్లి-సాగర్ లింకు ప్రాజెక్టుపై చర్చించేందుకు తాము సిద్ధమని తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈ మేరకు ఒక ప్రతిపాదనను తాజాగా కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ముందుంచారు. దీంతో నాలుగేళ్ల కిందట గోదావరి%-%కావేరి అనుసంధాన ప్రక్రియలో భాగంగా జాతీయ జలవనరుల అభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ) తయారు చేసిన ఇచ్ఛంపల్లి%-%సాగర్‌కు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)పై దృష్టి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. మొత్తం 247 టీఎంసీల మళ్లింపు ఎన్‌డబ్ల్యూడీఏ 2020-21లో రూపొందించి సంబంధిత రాష్ట్రాలకు అందజేసిన డీపీఆర్‌లో..ఇచ్ఛంపల్లి-సాగర్ అనుసంధాన ప్రాజెక్టు, జలాల లభ్యత, మళ్లించే విధానం, అవసరమయ్యే నిధులు, ఆయా రాష్ట్రాలకు దక్కే నీటి వాటాలు, వృద్ధిలోకి వచ్చే ఆయకట్టు తదితర అంశాలను స్పష్టంగా పేర్కొంది. దీని ప్రకారం.. తెలంగాణలోని ఇచ్ఛంపల్లి వద్ద గోదావరి నదిపై 15.8 టీఎంసీల సామర్థ్యంతో బరాజ్ నిర్మించి తమిళనాడులో కావేరి నదిపై ఉన్న గ్రాండ్ ఆనకట్ట వరకు 247 టీఎంసీల నీటిని మళ్లిస్తారు. బరాజ్ నుంచి రోజుకు 2.2 టీఎంసీల చొప్పున నీటిని సాగర్‌కు మళ్లిస్తారు. ఈ దారిలో గొట్టిముక్కల బ్రాంచి కాలువ కింద నల్లగొండ జిల్లాలోని మునుగోడు, చండూరు ప్రాంతాల్లో

(మిగతా 2వ పేజీలో)

## మెట్రో ఫేజ్2కు అనుమతివ్వండి

### కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ విజ్ఞప్తి



# రేవంత్‌కు బేసిన్ల కంటే బ్యాగుల మీదే నాలెడ్జి ఎక్కువ

- నదుల బేసిన్లపై కనీస అవగాహన లేకుండా మాట్లాడారు
- బనకచర్ల ప్రాజెక్టు ఏ నది బేసిన్‌లో కడుతున్నారో తెలియకపోతే ఎలా?
- మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజం
- ఏపీ జలదోపిడీ, అక్రమ ప్రాజెక్టులు అడ్డుకోవడం చేతకాక అబద్ధాలు చెబుతున్నారు
- తెలంగాణ హక్కులను ఏపీకి, చంద్రబాబుకు రాసిస్తే ప్రజలు ఊరుకోరు

హైదరాబాద్: 'ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నదుల బేసిన్‌ల గురించి బేసిక్ నాలెడ్జ్ (కనీస అవగాహన) లేకుండా మాట్లాడారు. బేసిన్ (పరివాహక ప్రాంతం)ల కంటే కూడా బ్యాగుల మీదే నాలెడ్జి బాగా ఉన్నట్లు ఉంది. నదీ పరివాహక ప్రదేశాల గురించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తమ అజ్ఞానాన్ని బయటపెట్టుకుంటూ రాష్ట్రం పరువు తీశారు..' అని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు ధ్వజమెత్తారు. గోదావరి%-%బనకచర్లపై ఏపీ ప్రభుత్వం గత ఆరు నెలలుగా కేంద్ర మంత్రులను కలుస్తూ అనుమతులు కోరుతుంటే, కనీసం ఆ ప్రాజెక్టు ఏ నది బేసిన్‌లో కడుతున్నారో కూడా సీఎం రేవంత్‌రెడ్డి తెలుసుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. 'రేవంత్‌రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడారు. అంతులేని అజ్ఞానంతో మూర్తీభవించిన మూర?త్వంతో మాట్లాడారు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో తెలియదు. బనకచర్ల ఏ బేసిన్‌లో కడుతున్నారో తెలియదు. ఇవేవీ తెలుసుకోకుండా సీఎం ఏం చేస్తున్నట్లు..?' అంటూ మండిపడ్డారు. గురువారం తెలంగాణ భవన్‌లో పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

### రాష్ట్ర ప్రయోజనాలు పక్కనపెట్టి రాజకీయాలా?

'తెలంగాణ నీటిపారుదల ప్రాజెక్టులపై సీఎం రేవంత్‌కు అవగాహన, చిత్తశుద్ధి లేదని బుధవారం ఆయన ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో తేలిపోయింది. నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్ కూడా బనకచర్ల ప్రకాశం జిల్లాలో ఉందని చెప్పడం విడ్డూరంగా ఉంది. బనకచర్ల విషయంలో మొద్దు నిద్రలో ఉన్న ప్రభుత్వాన్ని బీఆర్‌ఎస్ అప్రమత్తం చేస్తే, సీఎం మాత్రం రాష్ట్ర ప్రయోజనాలు పక్కనపెట్టి రాజకీయాలు మాట్లాడుతున్నాడు. ఎంపీలతో నిర్వహించిన సమావేశంలో.. 'ఈ భేటీని రాజకీయ వేదికగా మార్చకు..బనకచర్ల ఆపాలి' అని మా రవిచంద్ర అంటే సీఎం అబద్ధాలకు వేదికగా మార్చారు. ఏపీ జలదోపిడీ, అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోవడం చేతకాని సీఎం చెప్తున్న అబద్ధాలకు అంతు

(మిగతా 2వ పేజీలో)

# తెలంగాణ రైజింగ్ 2047 విజన్ భేష్

## సిఎం రేవంత్ రెడ్డికి యూకే మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ ప్రశంసలు

### ఢిల్లీలో లెటర్ ఆఫ్ ఇంటెంట్ మార్చుకున్న తెలంగాణ, టిబిఐజీసి ప్రతినిధులు





# భారత్ పాక్ యుద్ధాన్ని నేను ఆపలేదు

### అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్




# కలిసి మాట్లాడుకుందాం

- ఎవరి శక్తి మేరకు వాళ్లు ప్రాజెక్టులు కట్టుకుందాం
- మనం మనం కొట్లాడుకుంటే ఎవరికి లాభం?
- కొత్త ట్రైబ్యునల్ వచ్చాక కేటాయింపుల మేరకు ముందుకెళ్లాలి
- కాళేశ్వరం ప్రాజెక్టుకు ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు
- సముద్రంలో కలిసే నీళ్లు వాడుకుంటే అభ్యంతరం ఎందుకు
- అమరావతిలో మీడియా సమావేశంలో ఎపి సిఎం చంద్రబాబు

అమరావతి : ఎవరూ ఎవరిపైనా పోరాడాల్సిన అవసరం లేదని, కూర్చుని మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారమవుతాయని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. సముద్రంలో కలిసే నీటి వాడకంపై సమస్య సృష్టించడం ఎంత వరకు సమంజసమని చంద్రబాబు ప్రశ్నించారు. గురువారం అమరావతి సచివాయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గోదావరి నీళ్లను ఇరు రాష్ట్రాలు వాడుకుంటున్నాయని, పోలవరం తప్ప మిగతావన్నీ అనుమతి రాని ప్రాజెక్టులేనని చెప్పారు. మనం మనం కొట్లాడుకుంటే ఎవరికి లాభం? తెలంగాణపై ఎప్పుడైనా గొడవ పడ్డానా? కృష్ణాలో తక్కువ నీటిపై గొడవ పడితే లాభం లేదు. కొత్త ట్రైబ్యునల్ వచ్చాక కేటాయింపుల మేరకు ముందుకెళ్లాలి. ఏపీ, తెలంగాణ ఎవరి శక్తి మేరకు వాళ్లు ప్రాజెక్టులు కట్టుకుందామని సూచించారు. గోదావరిలో నీళ్లు పుష్కలంగా ఉన్నాయని,

(మిగతా 2వ పేజీలో)

# ఇజ్రాయెల్‌పై విరుచుపడిన ఇరాన్

## ఎనిమిదో రోజుకు చేరిన యుద్ధం



టెహ్రాన్: ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం (%×ంతీఖవశ్రీ ×తీఖఅ ఔతీ%) ఎనిమిదో రోజుకు చేరింది. ఇరు దేశాలు పరస్పరం క్షిపణుల వర్షం కురిపిస్తున్నాయి. శుక్రవారం ఉదయం ఇరాన్‌లోని అణు స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు కొనసాగించింది. ప్రతిగా క్లస్టర్ బాంబులతో కూడిన క్షిపణులను ఇజ్రాయెల్‌పైకి టెహ్రాన్ ఎక్కుపెట్టింది. గత వారం రోజులుగా జరుగుతున్న దాడుల్లో ఇరాన్ క్లస్టర్ మందుగుండు సామాగ్రిని ఉపయోగించడం ఇదే తొలిసారి. దీంతో ఎనిది రోజులుగా జరుగుతున్న దాడులు, ప్రతిదాడుల పరంపర ఎప్పుడు ఆగుతుందో తెలియన పరిస్థితి ఏర్పడింది. తాజాగా ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్లస్టర్ బాంబులను ఉపయోగించడం, దవాఖానపై దాడి చేయడం వంటి ఘటనల నేపథ్యంలో యుద్ధం మరింత తీవ్రతరం అయ్యే ఉవకాశాలు ఉన్నాయి. దీనికి తగినట్లుగానే ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ ప్రకటన జారీచేశారు. ఇరాన్‌ను తీవ్రంగా దెబ్బకొడతామని హెచ్చరించారు. గురువారం తెల్లవారుజామున దక్షిణ ఇజ్రాయెల్‌లోని ఓ ప్రధాన దవాఖానపై ఇరాన్ జరిపిన క్షిపణి దాడి తీవ్ర విధ్వంసాన్ని సృష్టించిన విషయం తెలిసిందే. అయితే తీవ్రమైన గాయాలు ఎవరికీ కాలేదని దవాఖాన యాజమాన్యం ప్రకటించింది. కాగా, టెల్ అవీవ్ సమీపంలోని అనేక బహుళ అంతస్తుల భవనాలు, ఇతర నివాస భవనాలపై ఇరాన్ క్షిపణులు దాడి చేశాయి. ఈ దాడులలో కనీసం 47 మంది గాయపడినట్లు ఇజ్రాయెల్ మాగెన్ డేవిడ్ ఆడమ్ రెస్క్యూ సర్వీస్ తెలిపింది. బీర్‌షెబా నగరంలోని సొరోకా వైద్య కేంద్రంపై క్షిపణి దాడి జరగడంతో దట్టమైన నల్లని పొగ ఆ ప్రాంతంలో వ్యాపించింది. దవాఖానలోని రోగులను ఎమర్జెన్సీ బృందాలు వేరే దవాఖానలకు తరలించాయి. ఇరాన్ సుప్రీం నాయకుడు అయాతొల్లా అలీ ఖమేనీ

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే

శుక్రవారం, జూన్ 20, 2025

# భారత్ పాక్ యుద్ధాన్ని నేను ఆపలేదు

న్యూయార్క్: అమెరికా అధ్యక్షుడు డొ నాల్డ్ ట్రంప్ మాట మార్చారు. భారత్, పాకిస్థాన్‌ల తెలివైన నేతలే తమ మధ్య ఘర్షణను నిలిపివేసుకున్నారని చెప్పారు. ఇది జరగకపోయి ఉంటే , అణుయుద్ధానికి దారితీసేదని వెల్లడించారు. తన జోక్యం, కొంచెం బెదిరింపులతోనే పా క్, భారత్‌లు శాంతి బాట పట్టాయని పదేపదే ట్రంప్ చెబుతూ వచ్చారు. అణ్వాయుధ యు ద్ధం నిలిపివేసిన ఘనత తన ఖాతాలోకే వస్తుందంటూ చెప్పుకొచ్చారు. అయితే కాల్పుల విరమణలో త న ప్రమేయం ఏమీ లేదని ఇప్పుడు అంగీకరించా రు. అమెరికాకు వచ్చిన పాక్ సైనికాధికారి ఫీల్డ్ మార్షల్ అసి మ్ మునీర్‌కు అరుదైన రీతి లో ఇచ్చిన విందు సందర్భంగా వైట్‌హౌస్‌లో ట్రంప్ మీడియా తో మాట్లాడారు. ప్రమాదకర యుద్ధం నిలిపివేత దిశలో వెళ్లిన భారత్, పాక్ దేశాల నేతలను ఆ యన ప్రశంసించారు.

# కలిసి మాట్లాడుకుందాం

కృష్ణానదిలో మాత్రమే నీళ్లు తక్కువగా ఉన్నాయి. కొత్త అథారిటీ ఎలా కేటాయిస్తే అలా తీసుకుందాం. కాళేశ్వరం ప్రాజెక్టుకు తాను ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదని చంద్రబాబు అన్నారు. సముద్రంలో కలిసే నీటి వాడకంపై సమస్య సృష్టించడం ఎంత వరకు సమంజసమని మఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. గోదావరిలో నీళ్లను ఇరు రాష్ట్రాలు వాడుకుంటున్నాయని, పోలవరం తప్ప మిగతావన్నీ అనుమతి రాని ప్రాజెక్టులేనని చెప్పారు. బనకచర్లతో ఎవరికీ నష్టం లేదు : తెలంగాణ పై భాగంలో ఉందని, కింద ఉన్న ఏపీ నీళ్లు వాడుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. సముద్రంలో కలిసే నీళ్లు వాడుకుంటామంటే రాద్ధాంతాలు, అభ్యంతరాలు ఎందుకు అని అడిగారు. తెలంగాణలోనూ ప్రాజెక్టులు కట్టాలని, ప్రజలు, రైతులు అందరూ బాగుండాలని కోరుకుంటాను కానీ ప్రజా ప్రయోజనాల విషయంలో రాజకీయాలు చేయనని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అనవసరంగా గొడవలు చేసి ప్రజలను మభ్యపెట్టొద్దని రెండు రాష్ట్రాల నాయకులకు చంద్రబాబు సూచించారు. బనకచర్లతో ఎవరికీ నష్టం లేదని స్పష్టం చేశారు. కాగా బనకచర్ల ప్రాజెక్ట్ను అడ్డుకునేందుకు మూడు విధాలుగా ముందుకు వెళతామని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రధాని సహా కేంద్రమంత్రులను కలిసి దీనిపై అభ్యంతరాలు చెబుతామన్నారు. కిషన్‌రెడ్డి కూడా తమతో కలిసి రావాలన్నారు. నాడు కేసీఆర్, జగన్ కలిసి రాయలసీమకు గోదావరి నీళ్లు తరలిస్తామన్నారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రయోజనాలను హరించేలా ఈ ప్రాజెక్టు రూపొందించబడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా సీఎం రేవంత్ వ్యాఖ్యలపై చంద్రబాబు స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

# ఇజ్రాయెల్‌పై విరుచుపడిన ఇరాన్

బతకడానికి వీల్లేదని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కట్జ్ ప్రకటించారు. టెల్ అవీవ్ సమీపంలోని ఓ దవాఖానపై ఇరాన్ క్షిపణి దాడి చేయడంపై గురువారం ఆయన తీవ్రంగా స్పందించారు. దవాఖానపై జరిగిన క్షిపణి దాడికి ఖమేనీ బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. బంకర్‌లో తలదాచుకున్న ఇరానియన్ నియంత ఇజ్రాయెల్‌లోని దవాఖానలు, నివాస భవనాలపై పిరికిపందలా క్షిపణులతో దాడులు చేస్తున్నారని కట్జ్ ఆరోపించారు. ఇవి చాలా తీవ్రమైన యుద్ధ నేరాలని, ఈ నేరాలకు ఖమేనీని జవాబుదారీగా నిలబెడతామని హెచ్చరించారు. ఖమేనీని అంతం చేయడానికి ఇజ్రాయెల్ రక్షణ దళాలు(ఐడీఎఫ్) ఎంత దూరం వెళ్లడానికైనా సిద్ధమని ఆయన ప్రకటించారు. ఖమేనీ పాలనను అంతం చేసేందుకు దాడులను ముమ్మరం చేయాలని తాను, ప్రధాని నెతన్యాహు ఐడీఎఫ్‌ని ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

# రేవంత్ కోసం 'ఆర్ఆర్ మాడ్యూల్'!

**నిఘా ఉంచడానికి ఏర్పాటు చేయించిన ప్రభాకర్‌రావు**

**ఈ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన ప్రణీత్‌రావు**

**దీనికి దాదాపు 20 మంది ఎస్ఐబీ అధికారుల వినియోగం**

**అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో వెలుగులోకి**



హైదరాబాద్: ఎస్ఐబీ మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు చేసిన వ్యవహారాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. 2023 ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డితోపాటు ఆయన కుటుంబీకులు, అనుచరులపై నిఘా ఉంచడానికి 'ఆర్ఆర్ మాడ్యుల్'పేరుతో ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసినట్టు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఎస్ఐబీలోని స్పెషల్ ఆపరేషన్ టీమ్‌కు (ఎస్ఓటీ) నేతృత్వం వహించిన డీఎస్పీ డి.ప్రణీత్‌రావు దీనిని పర్యవేక్షించారని వెలుగులోకి వచ్చింది. ప్రభాకర్‌రావు హయాంలో అనేకమంది ఫోన్లను ట్యాపింగ్ చేశారు. వీరి కోసం మాడ్యూల్స్ రూపొందించారు. ఒక్కో మాడ్యుల్‌లో సదరు వ్యక్తితోపాటు ఆయనకు సంబంధించి ఇంకా ఎవరెవరివి ఫోన్లు ట్యాప్ చేయాలో ఆ నంబర్లు చేర్చేవారు. ఈ మాడ్యూల్‌ను అనునిత్యం పర్యవేక్షిస్తూ వారికి వచ్చే ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్‌లను పర్యవేక్షించడానికి కొందరు అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా నియమించారు. ఇందులో భాగంగానే రేవంత్‌రెడ్డికి సంబంధించిన మాడ్యుల్‌కు ప్రభాకర్‌రావు 'ఆర్ఆర్ మాడ్యూల్'అనే పేరు పెట్టారు. ఈ మాడ్యూల్‌లో ఉన్న వారి ఫోన్లను పర్యవేక్షిస్తూ ఉండటానికి డీఎస్పీ ప్రణీత్‌రావు నేతృత్వంలో 20 మంది సిబ్బందిని నియమించారు. ప్రభాకర్‌రావు ఎస్ఐబీ చీఫ్‌గా మారిన తర్వాత ట్యాపింగ్ దుర్వినియోగం కావడం మొదలైంది. దీనివల్ల ఒనగూరుతున్న లాభాలు తెలిసిన తర్వాత ప్రభాకర్‌రావు అక్రమంగా ట్యాప్ చేసేలా ప్రేరేపించారు. ఎస్ఐబీ అధికారులు చాలా కాలం కేవలం ఫోన్లు మాత్రమే ట్యాప్ చేశారు.

**2018 తర్వాత మారిన ట్యాపింగ్ పంథా**

2018 ఎన్నికల సందర్భం నుంచి వీరి ట్యాపింగ్ పంథా మారిపోయింది. దుబ్బాక, హుజూరాబాద్, మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో ఫోన్లతోపాటు సోషల్‌మీడియాను ట్యాప్ చేయాలని భావించారు. ప్రణీత్‌రావు, తిరుపతన్న తదితరులను ఎస్ఐబీలోకి తీసుకున్న తర్వాత, భుజంగరావు పొలిటికల్ ఇంటెలిజెన్స్ బాధ్యతలు చేపట్టడంతో ప్రభాకర్‌రావు ట్యాపింగ్‌ను కొత్త పుంతలు తొక్కించారు. దీనికోసం విదేశాల నుంచి ఉపకరణాలు, సాఫ్ట్‌వేర్స్ అక్రమంగా దిగుమతి అయ్యాయి. ఓ టెక్నాలజీ కన్సల్టెంట్ సహకారంతో ఇజ్రాయెల్ నుంచి సాఫ్ట్‌వేర్స్, ఎంసీ క్యాచర్స్ సమీకరించుకున్నారు. దీన్ని ప్రణీత్‌రావు టీమ్ ఓ వాహనంలో పెట్టుకొని టార్గెట్ చేసిన వ్యక్తి ఇల్లు, కార్యాలయం సమీపంలో మాటు వేసేది. ఇలాంటి ఓ ఉపకరణాన్నే ప్రణీత్‌రావు బృందం రేవంత్‌రెడ్డి ఇంటికి సమీపంలో తీసుకున్న వార్‌రూమ్‌లో ఏర్పాటు చేసి 'ఆర్ఆర్ మాడ్యూల్'ను కొన్నాళ్లు పర్యవేక్షించిందని దర్యాప్తు అధికారులు గుర్తించారు.

**నాలుగోసారి హాజరైన ప్రభాకర్‌రావు**

ప్రభాకర్‌రావు గురువారం నాలుగోసారి సిట్ ఎదుట హాజరయ్యారు. పోలీసులు ఆయన్ను ఉదయం 11 గంటల నుంచి రాత్రి 7.30 గంటల వరకు సుదీర్ఘంగా ప్రశ్నించారు. అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. తమ విచారణకు ప్రభాకర్‌రావు సహకరించట్లేదని సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని నిర్ణయించింది. ఆయనకు ఇచ్చిన రిలీఫ్‌ను రద్దు చేయాలని కోరనుంది. మరోవైపు ప్రభాకర్‌రావును కస్టోడియల్ విచారణ చేసేందుకు అనుమతి కోరుతూ నాంపల్లి కోర్టులో పిటిషన్ వేయడానికి ఉన్న అవకాశాలను న్యాయ నిపుణులతో పరిశీలిస్తోంది.

# తెరపైకి ఇచ్చంపల్లి-సాగర్



80 వేల హెక్టార్ల కొత్త ఆయకట్టుకు, ఎస్సారెస్పీ%-%2 కింద 1.78 లక్షలు, ఎస్ఎల్‌బీసీ కింద 1.09 లక్షల హెక్టార్లకు నీరందించాల్సి ఉంటుంది. ఇక ఏపీలో సాగర్ కుడి కాలువ కింద 1.26 లక్షల హెక్టార్లు, నాగార్జునసాగర్%-%సోమశిల కింద 1.68 లక్షల హెక్టార్ల కొత్త ఆయకట్టుకు నీటిని ప్రతిపాదించారు. సోమశిల%-%కావేరి మధ్య 2.5 లక్షల హెక్టార్లకు నీటి సరఫరాకు సంబంధించిన ప్రతిపాదనలు కూడా ఇందులో ఉన్నాయి.

**మూడు రాష్ట్రాలకు 230 టీఎంసీలు**

గోదావరిలో వరద ఉండే జూన్%-%అక్టోబర్ నెలల్లో 143 రోజుల్లో 247 టీఎంసీలను మళ్లిస్తారు. ఇందులో ఆవిరి నష్టాలు పోనూ మిగిలే 230 టీఎంసీలలో తెలంగాణ 65, ఆంధ్రప్రదేశ్ 79.9, తమిళనాడు 84 టీఎంసీలు వినియోగించుకునేలా ఎన్‌డబ్ల్యూడీఏ ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టుకు ఆ సమయంలోనే రూ.85 వేల కోట్ల మేర వ్యయాన్ని అంచనా వేసింది. ఇచ్చంపల్లి నుంచి సాగర్‌కు నీటిని మళ్లించే క్రమంలో మూడు లిఫ్టులు నిర్మించాల్సి ఉండగా, వీటి నిర్వహణకు 3,840 మిలియన్ యూనిట్ల విద్యుత్తు అవసరమవుతుందని, ఇందుకు ఏటా రూ.770 కోట్ల ఖర్చవుతుందని లెక్కగట్టింది. ఇక ఇచ్చంపల్లి వద్ద నిర్మించే బరాజ్‌తో 9,300 హెక్టార్లు ముంపునకు గురికానుండగా, 22 వేల మంది నిరాశ్రయులవుతారని ఎన్‌డబ్ల్యూడీఏ పేర్కొంది. అయితే ఈ ప్రతిపాదనను అప్పట్లో తెలంగాణ వ్యతిరేకించింది. దీనికి దిగువన అకినేపల్లి నుంచి ఒక ప్రతిపాదన, తుపాకులగూడెం నుంచి మరో ప్రతిపాదన, దుమ్ముగూడెం నుంచి ఇంకో ప్రతిపాదన సిద్ధం చేశారు. అయితే ఇంద్రావతి మిగులు జలాలపై ఛత్తీస్‌గఢ్ అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండటంతో దీనిపై చర్చోపచర్చలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఏపీ పోలవరం-బనకచర్ల చేపట్టడంతో, దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న తెలంగాణ తాజాగా ఇచ్చంపల్లి-సాగర్ అనుసంధానాన్ని తెరపైకి తెచ్చింది. దీనిపై కేంద్రం ఎలా స్పందిస్తుందన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

## మెట్రో ఫేజ్2కు అనుమతివ్వండి

**కేంద్ర మంత్రి ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి**

హైదరాబాద్: మెట్రో ఫేజ్-2కు సత్వరమే అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి ఖట్టర్‌తో ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లో 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-%××% అవసరం ఎంతో ఉందని కేంద్ర మంత్రికి సిఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. రూ.24,269 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడి ప్రాజెక్టుగా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని సిఎం రేవంత్ వివరించారు. మెట్రో ఫేజ్-%××% సాకారమైతే నగరంలో రాకపోకలు వేగంగా సాగడంతో పాటు రహదారులపై రద్దీ తగ్గుతుందని సుస్థిరాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి ఖట్టర్‌తో తెలిపారు. పట్టణ వ్యవహారాల శాఖ సూచన మేరకు అవసరమైన సవరణలు చేసి ప్రాజెక్టు డిపిఆర్ సమర్పించిన విషయాన్ని కేంద్ర మంత్రికి సిఎం గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-%××% ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని ఇతర శాఖల నుంచి అవసరమైన అనుమ తులు ఇప్పించాలని కేంద్ర మంత్రికి సిఎం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపిలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఎపి జితేందర్ రెడ్డి, మెట్రో ఎండి ఎన్‌విఎస్ రెడ్డి, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌కు బేసిన్ల కంటే బ్యాగుల మీదే నాలెడ్జి ఎక్కువ



ఉండటం లేదు. రేవంత్‌రెడ్డి కుసంస్కారి.. వదరుబోతు. ఆయన నల్లమల పులిబిడ్డ కాదు..వెకిలి మాటల వెర్రిబిడ్డ. మేం ఉద్యమాల నుంచి వచ్చినం. నీలాగా అడ్డమైన తొక్కులు తొక్కుతూ రాలేదు..' అంటూ హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఏపీకి రేవంత్ దాసోహం అవుతున్నారు..**

'గోదావరిలో 1,000, కృష్ణా నదిలో 500 టీఎంసీలు తెలంగాణకు తీసుకుని, మిగిలిన జలాలను ఏపీకి తరలించుకునేందుకు ముఖ్యమంత్రి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. తెలంగాణ ఆయన జాగీరు కాదు. చంద్రబాబు దయాదాక్షిణ్యాల మీద బతకడాన్ని రేవంత్ మానుకోలేక పోతున్నారు. ఏపీకి దాసోహం అవుతూ బనకచర్లకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. రేవంత్ చేసిన ద్రోహానికి ఆయనను ఉరి తీసినా తప్పులేదు. నదీ జలాల్లో తెలంగాణ హక్కులను ఏపీకి, చంద్రబాబుకు రాసిస్తే ప్రజలు ఊరుకోరు. చంద్రబాబుకు రేవంత్‌కు మధ్య ఆదిత్యనాథ్ దాస్ అనుసంధాన కర్తగా పనిచేస్తున్నాడు. గోదావరి, కృష్ణా జలాలు ఏపీకి దోచి పెట్టేందుకు అవి రేవంత్ అయ్య సొమ్ము కాదు. ఆయన కేవలం తెలంగాణకు కాపలాదారు మాత్రమే..' అని మాజీమంత్రి అన్నారు.

**మేం అంగీకరించామనడం శుద్ధ అబద్ధం**

'తెలంగాణకు సాగునీటి కోసం పరితపించిన కేసీఆర్ రాష్ట్రానికి దక్కాల్సిన న్యాయమైన నీటి వాటా కోసం సుప్రీంకోర్టు దాకా వెళ్లారు. పోలవరం ద్వారా పెన్నా బేసిన్‌కు నీరు తరలిస్తే కృష్ణా బేసిన్‌లో 763 టీఎంసీలు తెలంగాణకు రావాలని గతంలో అఫిడవిట్ ఫైల్ చేశాం. గోదావరిలో సగటున ఏటా 3 వేలకు పైగా టీఎంసీలు సముద్రంలో కలుస్తాయని సీడబ్ల్యూసీ లెక్కల ఆధారంగా కేసీఆర్ అంచనా వేసి అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌లో ప్రస్తావించారు. కానీ రేవంత్‌రెడ్డి వాస్తవాలను వక్రీకరించి బనకచర్లకు గత ప్రభుత్వం అంగీకరించినట్లు అబద్ధాలు చెప్తున్నారు. తెలంగాణను సంప్రదించకుండా గోదావరి, కృష్ణా నదుల అనుసంధానం చేపడితే అంగీకరించేది లేదని గతంలోనే అపెక్స్ కౌన్సిల్ భేటీలో కేసీఆర్ కుండబద్ధలు కొట్టారు. కానీ రేవంత్ మాత్రం 1,000 టీఎంసీలు తెలంగాణకు ఇచ్చి, మీరు ఎన్ని జలాలు అయినా తరలించుకోండి అని ఏపీకి చెప్తున్నారు..' అని హరీశ్‌రావు ఆరోపించారు.

**ఒక్క నీటి చుక్కను కూడా వదులుకోం..**

'కృష్ణా%-%గోదావరి నదీ జలాల అనుసంధానం గురించి కేసీఆర్ చేసిన ప్రతిపాదనకు గతంలో ఏపీ సీఎం జగన్ అంగీకరించక పోవడంతో అది ముందుకు సాగలేదు. తెలంగాణతో సంబంధం లేకుండా కృష్ణా%-%గోదావరి అనుసంధానికి అంగీకరించే ప్రసక్తే లేదు. గోదావరి జలాల్లో తెలంగాణకు హక్కుగా రావాల్సిన ఒక్క నీటి చుక్కను కూడా వదులుకోం. అవసరమైతే రైతుల పక్షాన కోర్టులను ఆశ్రయిస్తాం..' అని హరీశ్‌రావు ప్రకటించారు. మీడియా సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, అనిల్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్‌వేర్ ఇంజినీరుతో పెళ్లి.. ఆరు నెలలకే టెకీ ఆత్మహత్య



హైదరాబాద్: అత్తింటివారి అదనపు కట్నం వేధింపుల కారణంగా పెళ్లయిన ఆరు నెలలకే ఓ మహిళా సాఫ్ట్‌వేర్ ఇంజినీరు ఆత్మహత్య చేసుకుంది. హైటెక్ సిటీ వద్ద దుర్గం చెరువులో దూకి తనువు చాలించింది. ఈ క్రమంలో మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదుతో భర్తతోపాటు అత్త, మామలు, మరిదిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం.. ఈస్ట్‌మారేడ్‌పల్లిలోని అడ్డగుట్టలో ఉంటున్న అంజయ్య, సుశీల దంపతుల కుమార్తె సుష్మ(27). ఈ ఏడాది జనవరి 31న సుష్మను నేరేడ్‌మెట్‌కు చెందిన అమృత్‌కు ఇచ్చి వివాహం చేశారు. సుష్మ, ఆమె భర్త అమృత్ ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా చేస్తున్నారు. పెళ్లి సమయంలో రూ.5లక్షల నగదు, 6 తులాల బంగారం, రాయల్ ఎన్‌ఫీల్డ్ బైకు కట్నంగా కింద ఇచ్చారు. అయితే, పెళ్లి అయిన కొద్ది రోజులకే అదనపు కట్నం కావాలంటూ భర్తతోపాటు అత్త, మామ, మరిది కలిసి సుష్మను వేధింపులకు గురి చేయడం ప్రారంభించారు. అనారోగ్యంతో ఉన్న సుష్మను ఈనెల 13న ఆసుపత్రిలో చేర్పించారు. 16న డిశ్చార్జి అయిన ఆమెను తల్లిదండ్రులు పుట్టింటికి తీసుకెళ్లారు. మరుసటి రోజు ల్యాప్‌టాప్ తెచ్చుకునేందుకు సుష్మ తండ్రితో కలిసి అత్తగారింటికి వెళ్లింది. ఈ సందర్భంగా భర్తతో సహా కుటుంబ సభ్యులు పరుషంగా మాట్లాడారు. మళ్లీ ఎందుకు వచ్చావంటూ సూటిపోటి మాటలు అనడమే కాకుండా అదనపు కట్నం తీసుకురావాలంటూ ఆమె తండ్రి అంజయ్యను కూడా దూషించారు. దీంతో, సుష్మ మనస్తాపానికి గురైంది. బుధవారం మధ్యాహ్నం కంపెనీలో విధులకు వెళ్లింది. రాత్రి ఒంటి గంట వరకు ఇంటికి రాకపోవడంతో తండ్రి అంజయ్య కంపెనీ మేనేజర్‌కు ఫోన్ చేశాడు. రాత్రి 8.30 గంటల సమయంలోనే ఆమె బయటకు వెళ్లిందని చెప్పాడు. అలా చెప్పడంతో కంగారు పడిన అంజయ్య.. తెలిసిన చోట గాలించి గురువారం తెల్లవారు జామున 4 గంటలకు మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని గాలింపు చర్యలు చేపట్టారు. ఉదయం 7.30 గంటల సమయంలో దుర్గం చెరువులో ఓ మహిళ శవం తేలిందని స్థానికులు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి సుష్మ మృతదేహంగా గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. సుష్మ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అత్తింటి వారిపై పోలీసులు కేసు నమోదు చేసినట్టు తెలిపారు.



# తెలంగాణ రైజింగ్ 2047 విజన్ భేష్

**సిఎం రేవంత్ రెడ్డికి యూకే మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ ప్రశంసలు**

హైదరాబాద్: 'తెలంగాణ రైజింగ్-2047' విజన్ అద్భుతంగా ఉందని యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) మాజీ ప్రధానమంత్రి టోనీ బ్లెయిర్ ప్రశంసించారు. భారత్ పర్యటనలో ఉన్న టోనీ బ్లెయిర్‌తో ఢిల్లీలో సిఎం రేవంత్‌రెడ్డి గురువారం సమావేశమ య్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో రైతులు, యువత, మహిళలు వంటి విభిన్న వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి టోనీబ్లెయిర్‌తో తెలియజేశారు. మానవ అభివృద్ధి సూచికల్లో అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు సిఎం రేవంత్ వెల్లడించారు. పట్టణ, పట్టణ శివారు, గ్రామీణ ప్రాంతాల వారీగా తాము అమలు చేయబోయే సూక్ష్మ ప్రణాళికను యూకే మాజీ ప్రధానమంత్రికి సిఎం తెలియజేశారు. 'తెలంగాణ రైజింగ్ 2047' ముఖ్య అంశాలను తెలియజే స్తూ, ఈ విజన్‌ను 2025, డిసెంబర్ 9న రాష్ట్ర ప్రభుత్వ రెండో వార్షికోత్సవం సందర్భంగా ప్రజలకు వెల్లడించనున్నట్లు సిఎం తెలిపారు. సుస్థిరాభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళిక ఉందని టోనీ బ్లెయిర్ ప్రశంసించారు. భారత్ ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్ యూనివర్శిటీ వంటి ప్రాజెక్టులపై టోనీబ్లెయిర్ ఆసక్తి చూపారు. ఇరు నేతలు గంటకుపైగా సమావేశమైన అనంతరం తెలంగాణ రైజింగ్ విజన్ రూపకల్పన, అమల్లో భాగస్వామ్యానికి తెలంగాణ ప్రభుత్వం, టిబిఐజిసి ప్రతినిధులు ఉద్దేశ పత్రాన్ని (లెటర్ ఆఫ్ ఇంటెంట్)ను పరస్పరం మార్చుకున్నారు. 1997 నుంచి -2007ల మధ్య పదేళ్ల పాటు యూకేకు ప్రధానమంత్రిగా, సుదీర్ఘకాలం ఇంగ్లాడ్ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించిన టోనీ బ్లెయిర్ రాజకీయాల నుంచి తప్పుకున్న తర్వాత ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లోని నాయకులకు విజన్, వ్యూహారచన వాటి అమలుకు సహకరించాలనే ఉద్దేశంతో టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్ (టిబిఐజిసి)ను స్థాపించారు. ఈ సమావేశంలో నీటి పారుదల మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపిలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఎపి జితేందర్ రెడ్డి, రాష్ట్ర పారిశ్రామిక, పెట్టుబడుల విభాగం సిఈఓ జయేశ్ రంజన్, పారిశ్రామిక, వాణిజ్య విభాగం ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, టిబిఐజిసి ప్రతినిధులు పాల్గొన్నారు.

# సరస్వతి తల్లి మున్నూరు కాపు ముద్దుబిడ్డ ప్రియాంకకు

## నీట్ ప్రవేశ పరీక్షలో జాతీయస్థాయిలో 100 ర్యాంక్ రావడం ఆనందదాయకం

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– మున్నూరు కాపు" నిరుపేద ముద్దుబిడ్డ.. సరస్వతి తల్లి.. ప్రియాంకకు" ఇటీవల జరిగిన నీట్ ప్రవేశ పరీక్ష లో జాతీయస్థాయిలో 100 ర్యాంకు సాధించిన విషయము విధితమే. ఈ సందర్భంగా నల్లగొండ పట్టణం ఎస్సార్ కళాశాలకు విచ్చేసిన డి ఐ ఈ ఓ దస్రూనాయక్ , జోనల్ ఇంచార్జ్ దోనాల శ్రీనివాస్ రెడ్డిలు ప్రియాంకకు పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ పట్టణం ఎస్సార్ కళాశాలలో చదువుకున్న నిరుపేద బిడ్డ ప్రియాంకకు ఇటీవల జరిగిన నీట్ ప్రవేశ పరీక్షలో జాతీయస్థాయిలో 100 ర్యాంకు సాధించిన సరస్వతి తల్లి.. " ప్రియాంక " నీ ప్రతిభకు మంచి గుర్తింపు రావడం ససంతోషకరమని పలువురు వ్యాఖ్యానించారు. వేములపల్లి మండలం ఆమనగల్లు కు చెందిన ప్రియాంక అమ్మానాన్నలు బచ్చు చంద్రయ్య,శారదల ముద్దుబిడ్డ ప్రియాంకకు నీటిలో జాతీయస్థాయిలో ర్యాంకు రావడం తో ఆ తల్లిదండ్రులను సైతం ఆ అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రియాంక ఇంకా ఉన్నత చదువులు.. చదివి.. మంచి డాక్టర్గా ఎదిగి..ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, మీరు భవిష్యత్తులో మంచి డాక్టర్ గా ఎదిగి నిరుపేదలకు మంచి వైద్యం అందించేందుకు నీవు ముందు వరుసలో ఉండాలని ఆ అధికారులు ఆమెకు సూచించారు.



నీట్‌లో జాతీయ స్థాయిలో ర్యాంకు సాధించిన చదువుల తల్లికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరిస్తున్న డి ఐ ఈ ఓ దస్రూనాయక్, జోనల్ ఇంచార్జ్ దోనాల శ్రీనివాస్ రెడ్డిల దృశ్యం



## శ్రీనివాసనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఎస్ ఎస్ సి, టాపర్స్ విద్యార్థి విద్యార్థులకు సన్మాన సభ

కుత్బుల్లాపూర్, జూన్ 19(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోనీ 128 డివిజన్ లో శ్రీనివాస నగర్ కమ్యూనిటీ హాల్ లో జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులు 2024-25, ఎస్ ఎస్ సి, టాపర్స్ అరుగురికి విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు సన్మానం కార్యక్రమం జె.జెమిని ఎస్ ఎస్ కుమారి, జి.హెచ్.ఎం, జెడ్పిహెచ్ఎస్, ఎం.ఈ.ఓ కుత్బుల్లాపూర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగ, ఎస్ హెచ్ ఓ జీడిమెట్ల పోలీస్ స్టేషన్ మల్లేష్, ఇచ్చేసి విద్యార్థులను ఎంతో చక్కటి సందేశంతో భవిష్యత్తును పొందేలా కృషిచేయాలనీ సూచించారు.. హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ప్రెసిడెంట్ తుటే విజయ్ కుమార్ దాత అయినా విరేంద్రాసింగ్ రాథోర్ సహకారంతో విద్యార్థులకు ఈ కార్యక్రమంలో సిల్వర్ మెడల్స్ ఇచ్చారు. స్థానిక సామాజిక కార్యకర్త, పాఠశాలకు ప్రముఖ దాత , మల్లేష్ విద్యార్థులకు క్యాష్ ప్రైజ్ అందించారు.. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్స్ మెంబెర్ సాజిద్, ఉపాధ్యాయులు నాగమణి , రాజమణి . జగదీష్ , సుధాకర్ , శ్రీశైలం, పదోవ తరగతి విద్యార్థులు వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు..



## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరిని కలిసిన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– ఇటీవల మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గురువారంరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరీ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,మేడ్చల్ కూకట్పల్లి ,కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల కాంగ్రెస్ ఇంఛార్జిలు తోటకూర వజ్రేష్ యాదవ్,బండి రమేష్,కోలన్ హనుమంత్ రెడ్డి,మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి,మాజీ జిల్లాపరిషత్ చైర్మెన్ శరత్ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజులను నియంత్రించాలి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజులలో రాయితీ ఇవ్వాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కార్పొరేట్ స్కూళ్లలో చదువుతున్న పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల ఫీజులలో 50% వరకు రాయితీ ఇవ్వాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విద్యాసంస్థల యాజమాన్యాలను కోరారు. ఆయన అన్ని స్కూల్ కాలేజ్ ల్లో స్వయంగా తిరిగారు.కార్పొరేట్ స్కూళ్లలో చదువుకుంటున్న ఫీజులలో రాయితీ ఇచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో కార్మిక, పేద, మధ్యతరగతి కుటుంబాలు అధికంగా ఉంటాయన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజులలో రాయితీ ఇచ్చేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వర్షాకాల ముందస్తు పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించిన మందముల్ల రజిత పరమేశ్వర్ రెడ్డి

### పారిశుద్ధ్యంపై ప్రత్యేక ఫోకస్ పెట్టిన ఉప్పల్ కార్పొరేటర్ మందుముల్ల రజితపరమేశ్వర్ రెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– పారిశుద్ధ్యంపై ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రతతోనే వర్షాకాలంలో వ్యాప్తి చెందే వ్యాధులకు దూరంగా ఉండొచ్చన్నారు. జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాలమేరకు రాబోయే వర్షాకాలంలో ప్రజారోగ్యం, పారిశుద్ధ్యంపై ఉప్పల్ లో చేపట్టిన ముందస్తు వర్షాకాల ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ ను కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప్పల్ వెంకటేశ్వర స్వామి టెంపుల్ రోడ్ గాంధీ నగర్ లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కాలనీలోని రోడ్లను ఖాళీ ప్రదేశాలను శుభ్రం చేసి ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి చెత్తను ఎత్తివేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్, డి ఈ చందన,లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవ్ రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి, మహంకాళి రాజు,అలుగుల అనిల్ కుమార్, నాగారం వెంకటేష్, ప్రేమ్, కుశంగల సతీష్ ముదిరాజ్, కాటపల్లి విజయ్ కుమార్, బొడిగె మల్లేష్,నాగు నాయక్,ఉపేందర్, కావాలి రాము, ప్రశాంత్ రెడ్డి, శానిటైజర్ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

## యోగా కార్యక్రమాన్ని నిర్వహించిన జోగారావు

మేడ్చల్ ప్రతినిధి ( వాయిస్ టుడే ) జూన్ 19:: జవహర్ నగర్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతంలోని అంబేద్కర్ నగర్ లోఈస్ట్ బిజెపి అధ్యక్షులు జోగారావు ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జోగారావు మాట్లాడుతూ 11 సంవత్సరాల బీజేపీ ప్రభుత్వం సుపరిపాలన లో భాగంగా యోగ యొక్క ప్రాముఖ్యత ను అంబేద్కర్ నగర్లో, హట



యోగ ఆశ్రమం గురూజీ సహకారం తో ప్రజలకు విద్యార్థులకు తెలియపర్చి వారితో యోగ ఆసనాలు వేయించడం ఎంతో ఆనందకరంగా ఉందని అన్నారు ప్రపంచ ప్రజలు అందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ నరేంద్ర మోదీ ఇంటర్ నేషనల్ యోగా డే కార్యక్రమం భారత దేశం కేంద్రంగా ప్రపంచ దేశాలలో ఆచరించే విదంగా చేశారని తెలిపారు. ఈ కార్యక్రమం లో యోగా కన్వీనర్ అనిల్ గుప్తా కో కన్వీనర్ కనకరాజు, దమ్మాయిగూడ బీజేపీ ప్రెసిడెంట్ నరేష్ పటేల్,మహిపాల్ రెడ్డి, వెంకన్న, శ్రీధర్, ధర్మేందర్, రమేష్ కాలనీ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జి పైనుంచి దూకి యువతి ఆత్మహత్య

శేరిలింగంపల్లి, జూన్ 19 (వాయిస్ టుడే): మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గం చెరువులో ఓ యువతి మృత దేహం కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. సికింద్రాబాద్ అడ్డగుట్టకు చిందిన బి. సుష్మ (27) హైటెక్ సిటీలో ఉన్న డైబోల్డ్, నిక్షి డో రఫ్ లో ప్రైవేట్ జాబ్ చేస్తున్నది. అయితే 18 వ తేదీ కూడా ఉద్యోగానికి వెళ్ళింది అయితే ఎంతకి ఇంటికి తిరిగి రాలేదు. దీంతో తండ్రి అంజయ్య ఆఫీస్ మేనేజర్ ను సంప్రదిస్తే ఆఫీస్ నుండి వెళ్లిపోయిందని తెలిసింది. దీంతో గురువారం ఉదయం 7.00 గం.లకు దుర్గం చెరువులో తప్పిపోయిన మహిళ సుష్మ మృతదేహం తేలుతున్నట్లు సమాచారం అందింది. ఎన్డీఆర్ఎఫ్ సాయంతో పోలీసులు శవాన్ని స్వాధీనం చేసుకొని పోస్ట్ మార్టం నిమిత్తం తరలించారు. మృతురాలు ఆత్మహత్య చేసుకున్నదా లేదా ఎవరైనా తోసివేశారా అనేకోణంలో దర్యాప్తు చేస్తున్నారు. మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## హైదరాబాద్‌లో అతిపెద్ద లగ్జరీ క్లబ్‌హౌస్ 'క్లబ్ ఒడిస్సీ'ని ఆవిష్కరించిన రాజపుష్ప ప్రాపర్టీస్

### ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో సంపూర్ణ సామాజిక జీవనం దిశగా రాజపుష్ప దార్శనికతకు మరింత బలం

దక్షిణ భారతదేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్‌లలో ఒకటైన రాజపుష్ప ప్రాపర్టీస్, జూన్ 15న నార్సింగిలోని తమ ప్రధాన నివాస సముదాయం – రాజపుష్ప ప్రావిన్షియాలో హైదరాబాద్‌లోని అతిపెద్ద లగ్జరీ క్లబ్‌హౌస్ క్లబ్ ఒడిస్సీని (Club Odyssey) ఘనంగా ప్రారంభించినట్లు ప్రకటించింది. 1,00,000ం చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న క్లబ్ ఒడిస్సీ, నివాసితుల కోసం ఆరోగ్యం, ఫిట్‌నెస్, విశ్రాంతి, సాంస్కృతిక అనుభవాల అసాధారణ సమ్మేళనాన్ని అందిస్తూ ప్రావిన్షియా సామాజిక మరియు జీవనశైలి కేంద్రంగా మారనుంది. ప్రారంభ కార్యక్రమానికి పద్మభూషణ్ అవార్డు గ్రహీత మరియు జాతీయ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ ముఖ్య అతిథిగా, రాజపుష్ప ప్రాపర్టీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి గౌరవ అతిథిగా విచ్చేశారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మరియు ఔటర్ రింగ్ రోడ్ (ORR)కి కొన్ని నిమిషాల దూరంలో వ్యూహాత్మకంగా ఉన్న రాజపుష్ప ప్రావిన్షియా 23.75 ఎకరాల విస్తీర్ణంలో 3,498 ప్రీమియం అపార్ట్‌మెంట్లతో కూడిన మాస్టర్-ప్లాన్డ్ కమ్యూనిటీ. మొదటి దశ (1,908 యూనిట్లు) 95% అమ్ముడైపోగా, రెండవ దశ (1,590 యూనిట్లు) రాబోయే 6-9 నెలల్లో అప్పగించడానికి సిద్ధంగా ఉంది. ఈ ప్రాజెక్ట్ హైదరాబాద్ లగ్జరీ రియల్ ఎస్టేట్ రంగంలో ఇప్పటికే ఒక కీలక మైలురాయిని సాధించింది.



## పేద ప్రజలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి - నర్సారెడ్డి భూపతిరెడ్డి

కుత్బుల్లాపూర్ జూన్ 19(వాయిస్ టుడే): అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంర్ఫ్) ఒక సంజీవని లాంటిదని నర్సారెడ్డి భూపతిరెడ్డి తెలిపారు. ఈ నిధి ద్వారా ఎన్నో కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీలోని బౌరంపేట్ గ్రామ నివాసి వెంకట్రామ్ శివ ప్రసాద్ రెడ్డి సిఎంఆర్ఎఫ్ (సీఎంర్ఫ్ ) ద్వారా చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు లికాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ కార్యక్రమంలో బౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాదిరెడ్డి,జిల్లా ఫిషర్మెన్ కాంగ్రెస్ అధ్యక్షులు పోచి మహేశ్ ముదిరాజ్,దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతకింది సురేశ్,దుండిగల్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి అర్కల విజయ్ గౌడ్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి కాలనీలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ జూన్ 19(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, యాదవ సంఘ సభ్యులు మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.



## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

కుత్బుల్లాపూర్ జూన్ 19(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో న్ ఎం సి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి అద్వర్యంలో నిర్వహించిన లిఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన లినియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి .ఈ కార్యక్రమాంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు డివిజన్ నాయకులు, మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

## నూతనంగా నియమితులైన జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసిన నియోజకవర్గ ఇంచార్జి

కుత్బుల్లాపూర్ జూన్ 19(వాయిస్ టుడే): మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గా శ్రీ మను చౌదరి నూతనంగా నియమితులైన సందర్బంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆద్వర్యంలో మర్యాద



పూర్వకంగా కలిసి పుష్పగుచ్చని అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి , మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే. సుధీర్ రెడ్డి , కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్ , మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ , ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేష్ రెడ్డి , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి , మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శుక్రవారం, 20 జూన్ 2025

## సంధ్య కన్వెన్షన్ శ్రీధర్ రావుపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు

### శ్రీధర్ రావుతోపాటు వెంకటేష్ మరో ముగ్గురి అనుచరులపై కేసు నమోదు

శేరిలింగంపల్లి,జూన్ 19 (వాయిస్ టుడే): సంధ్య కన్వెన్షన్ శ్రీధర్ రావుతో పాటు వెంకటేష్ మరో ముగ్గురిపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయ్యాయి. హైడ్రా అధికారులు ఎఫ్సిఐ కాలనీలో రోడ్డు మార్కింగ్ చేస్తుండగా కుషిచంద్ వడ్డే అనే బాధితుడు అక్కడకు చేరుకున్నాడు. ఈ క్రమంలో శ్రీధరరావు అనుచరుడు వెంకటేష్ హైడ్రా పోలీసుల సమక్షంలోనే అత్యంత వేగంగా కారు నడిపి కుశిచంద్ వడ్డే ను ఢీకొట్టబోయాడు.అయితే భయానికి గురైన కుశిచంద్ తిరిగి వెళ్ళిపోయే ప్రయత్నం చేయగా రోడ్డుపై కేటిఎమ్ బైక్ నం %ూ%36 1085 వాహనంపై వచ్చి అతని అనుచరులతో కారుపై రాళ్ల దాడి చేయించాడని పోలీసులకు పిర్యాదు చేశాడు . సంధ్య కన్వెన్షన్ శ్రీధర్ రావు అతని అనుచరుడైన వెంకటేష్ ఆదేశాల ప్రకారమే నాపై దాడి చేశారని కుశిచంద్ తెలిపాడు. భవిష్యత్తులోను సంధ్య కన్వెన్షన్ శ్రీదర్ రావు నుండి తనకు ప్రాణహాని ఉందంటూ పోలీసులకు తెలిపిన పిర్యాదులో పేర్కొన్నాడు.

### మియాపూర్ ఆధ్య కాలేజ్‌లో దారుణం

## ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థిని చితకబాదిన కాలేజీ డైరెక్టర్

### మియాపూర్ పోలీసులకు పిర్యాదు చేసిన విద్యార్థి తల్లిదండ్రులు




శేరిలింగంపల్లి,జూన్ 19 (వాయిస్ టుడే): మియాపూర్ ఆధ్య కాలేజ్ లో దారుణం చోటు చేసుకున్నది. ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థి కనిష్క్ (17) ను కాలేజీ డైరెక్టర్ బాలకృష్ణ ఇష్టం వచ్చినట్లు చితకబాదాడు. దీంతో ఎందుకు అలా కొట్టారు అని ప్రశ్నించడానికి వెళ్లిన తల్లి రేఖ,అక్క పై కూడా కాలేజీ డైరెక్టర్ బాలకృష్ణ దాడికి ప్రయత్నించారని వారు ఆరోపించారు.దీంతోపాటు ప్రిన్సిపల్ మానస తీవ్ర పదజాలంతో దుర్భషాలాడుతూ తిట్టినట్లు వారు తెలిపారు. విషయం తెలుసుకొని ఆధ్య కాలేజీకి చేరుకున్న ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులపై కూడాకాలేజీ యాజమాన్యం దురుసుగా ప్రవర్తించినట్లు తెలుస్తోంది.దీంతో విద్యార్థి తల్లి దండ్రులు మియాపూర్ పోలీసులకి పిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న మియాపూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితులను అదుపు చేశారు.




## ఎయిమ్స్ సేవా సమితి అనాధాశ్రమంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### లేబర్ సెల్ అధ్యక్షులు కాందాడి సుదర్శన్ రెడ్డి

కూకట్‌పల్లి, జూన్ 19(వాయిస్ టుడే) జాతీయ కాంగ్రెస్ అగ్రనేతల రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ 55 వ జన్మదినం సందర్భంగా కొంపల్లి మున్సిపల్ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఎయిమ్స్ సేవా సమితి అనాధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టి పిసిసి లేబర్ సెల్ అధ్యక్షులు కాందాడి సుదర్శన్ రెడ్డి కేక్ కట్ చేసి అనాధాపిలలకు బుక్స్, పెన్నులు స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంజి ముదిరాజ్, ఖదీర్, శ్రీనివాస్ గౌడ్, నవీన్ ముదిరాజ్, సాయి యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది..



## నేషనల్ కాంగ్రెస్, నాయకులు రాహుల్ గాంధీ, జన్మదిన వేడుకలు

### మూసాపేట్ డివిజన్ మాజీ అధ్యక్షుడు ఎండీ చున్ను పాషా

కూకట్ పల్లి, జూన్ 19(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్ పరిధిలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, నాయకులు రాహుల్ గాంధీ, జన్మదిన సందర్బంగా మూసాపేట్ డివిజన్ మాజీ అధ్యక్షుడు ఎండీ చున్ను పాషా ఆధ్వర్యంలో గురువారం మూసాపేట్ లో ఇందిరాగాంధీ విగ్రహం దగ్గర కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ లీడర్స్ బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, సతీష్ గౌడ్, సంతోష్,తూము వినయ్, ఎల్లేష్ యాదవ్, సప్పిడి భాస్కర్ ప్రకాష్, మల్లేష్, సలీమ్, శ్రీను, గణేష్, ఎన్ఎస్ నారాయణ, సుధాకర్ రెడ్డి, రాజు, టింకు, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి నియోజకవర్గ అపరిష్కృతంగా ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలి

### మేడ్చల్ జిల్లా నూతన కలెక్టర్ మనూ చౌదరికి వినతులు

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి, జూన్ 19(వాయిస్ టుడే) కూకట్పల్లి నియోజకవర్గంలోనీ ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలు, ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ సంబంధిత సమస్యల పరిష్కారానికి సత్వరం చర్యలు తీసుకోవాలి కోరుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా నూతన కలెక్టర్ మనూ చౌదరిని కలిశారు. నియోజకవర్గంలోని కార్పొరేటర్లు, పలువురు స్థానికులతో కలిసి నూతన కలెక్టర్ మను చౌదరికి అభినందనలు తెలిపారు. అనంతరం డివిజన్ల వారీగా ఆయా కార్పొరేటర్లు స్థానికంగా ఉన్న సమస్యలను వినతి పత్రాల ద్వారా కలెక్టరుకు వివరించారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, పాఠశాలల నూతన భవనాల నిర్మాణం, ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రుల సమస్యలు, ఆరోగ్య ఉప కేంద్రాలలో వసతుల కల్పన, ప్రభుత్వ భూముల్లో నిర్మించుకున్న ఇళ్ల క్రమబద్ధీకరణ, జీ వో 58,59 ద్వారా దరఖాస్తు చేసినవారికి క్రమబద్ధీకరణ తదితర అంశాలపై సత్వరం స్పందించాలని కోరారు.కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ లోని హౌసింగ్ బోర్డు స్థలాన్ని పాఠశాల నిర్మాణం కోసం, వంద పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం అప్పగించేందుకు సంసిద్ధత వ్యక్తం చేసినా జిల్లా స్థాయిలోని సంబంధిత అధికారులు స్పందించడం లేదని వెంటనే కలెక్టర్ స్పందించి స్థలాలను స్వాధీనం చేసుకోవాలని కోరారు. అల్లాపూర్ సర్వే నంబర్ 18 లో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న స్థలంలో తెలుగు మీడియం, ఉర్దూ మీడియం పాఠశాలలు నిర్మించాలని కోరారు. హైదర్ నగర్ గ్రామ పరిధిలోని సర్వేనంబర్ 145,163 లలో వెలసిన సర్దార్ పటేల్ నగర్ మొదలుకొని ఎన్ ఆర్ ఎస్ ఏ కాలనీ వరకు నెలకొన్న ఇళ్ళ నిర్మాణ అనుమతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలనీ కోరారు. 50 ఏళ్లకు పైగా ఇక్కడి కాలనీలలో ఇళ్లు నిర్మించుకున్న వారికి నూతన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం లేదని, అప్పటికే అన్ని అనుమతులతో నిర్మించిన వాటికి ఓ సి జారీచేయడం లేదని స్థానిక కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇక్కడి సమస్యను ప్రత్యేక ప్రాధాన్యత దృష్టితో పరిష్కరించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కలెక్టరును కోరారు. సంబంధిత మునిసిపల్ జోనల్ కమిషనర్ తో మాట్లాడి కాలనీవాసుల సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోనీ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే తో పాటు కార్పొరేటర్లు వివరణాత్మకంగా నివేదించడం పట్ల కలెక్టర్ సంతోషం వ్యక్తం చేసి అన్ని సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో %ా%కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, సభిహ గౌసుద్దీన్, శిరీష బాబు రావు, మందాడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ బాబురావు, తూము శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## బాలానగర్ డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలపై స్థానికులతో కలసి విస్తృత పర్యటన

### టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

కూకట్‌పల్లి, జూన్ 19(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గురువారం నియోజకవర్గం లోని సమస్యల పరిష్కార కోసం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా బాలానగర్ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ ఎన్టీఆర్ నగర్ లో స్థానిక నాయకులతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. డివిజన్ పరిధిలో కొత్తగా నిర్మించిన ఈద్గాలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. స్థానిక ముస్లింల వినతి మేరకు ఇక్కడ ఈద్గాలో బోరు నూతనంగా నిర్మించిన గదులకు నవీకరించారు. అదేవిధంగా స్థానిక బస్తీల్లో రహదారులు, కమ్యూనిటీ హాల్ లేక పోవడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు బండి రమేష్ దృష్టికి తీసుకురాగా అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో మాట్లాడి ఆయా రహదారుల నిర్మాణం కోసం ఎస్టిమేషన్ వేయాలని సూచించారు. ఈ మేరకు పనులు త్వరలోనే ప్రారంభిస్తా మన్నారు. అదేవిధంగా స్థానికంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను కబ్జాకు గురి కాకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని రమేష్ ఎమ్మార్వో, డిప్యూటీ కమిషనర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుష్పా రెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్, పులి శ్రీకాంత్ పటేల్, పులి శివకుమార్ గౌడ్, బాల నరసింహ, పప్పు, హుస్సే న్, శ్రీనివాస్, మహేందర్, సుధాకర్ రెడ్డి, హర్షత్ సోను, జమ్మూ, నరేష్, ఆర్. సురేందర్, సలీం, శంకర్ గౌడ్, అనిల్, వహాజ్, నాయకులు మరియు కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్థిక సమస్యలతో వ్యక్తి బలవన్మరణం



కూకట్‌పల్లి, జూన్ 19(వాయిస్ టుడే) ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడిన సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ తెలిపిన వివరాల ప్రకారం తూము నరేందర్ (40) జిమ్ కోచ్ గా పనిచేస్తున్నాడు. ఆర్థికంగా ఇబ్బందులతో భార్యాభర్తలు తరచూ గొడవ పడేవారు. తండ్రి తో మాట్లాడేది ఉంది భోజనం చేసి వస్తానని చెప్పిన వ్యక్తి ఇంతకీ రాకపోవడంతో ఇంటికి వెళ్లి చూడగా తుము నరేందర్ టవల్ తో సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకుని మరణించాడు. కుటుంబ సభ్యులు అమోర్ ఆసుపత్రికి తరలించగా వైద్యులు అతను పరీక్షించి అప్పటికే మరణించినట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీ పాప నాశేశ్వర దేవాలయం రుద్ర చండి హెూమం పూర్ణాహుతిలో తెలంగాణ మున్నూరు కాపు మహాసభ అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్ రావు



కూకట్ పల్లి, జూన్ 19(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఐడిఎల్ రంగధముని చెరువు వద్ద రుద్ర చండి హెూమం పూర్ణాహుతి సందర్భంగా రంగాధముని ఉన్న ( పాప గుడి ) శ్రీ పాప నాశేశ్వరా దేవాలయానికి వచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్నూరు కాపు మహాసభ కాచిగూడ అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ రావు, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబు రావు, సప్పిడి భాస్కర్, సప్పిడి వెంకటేష్, తూము విజయ్, పందిరి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## లోక్ సభ ప్రతిపక్ష నేత ఇండియ కాంగ్రెస్ పార్టి అధినేత ఎంపి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు



కూకట్ పల్లి: జూన్ 19(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం లోని శివనంద రిహబిలిటేషన్ సెంటర్ లో లోక్ సభ ప్రతిపక్ష నేత మరియు ఆల్ ఇండియ కాంగ్రెస్ పార్టి అధినేత ఎం.పి.రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు పువ్వాల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు ముఖ్య అతిథులుగా బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు కాంగ్రెస్ నాయకులు సప్పిడి భాస్కర్, పోలకండ్ల రఘుపతి రెడ్డి, వెంకట్, సాయి, సనోజ్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొని కేక్ కట్ చేసి వృద్దులకు వస్త్రాలు, పండ్లు పంపిణి చేసారు ఈ సందర్భంగా తూము వేణు మాట్లాడుతు రాహుల్ గాంధీ తోనే బిసి రిజర్వేషన్లు, ఎస్సీ, ఎస్టీ, వర్గీకరణ, తెలంగాణ లో అమౌలవుతున్న సంక్షేమ పథకాలలో రాహుల్ గాంధీ సలహాలే కీలకమని, అలాగే భారత దేశం లో జన గణన తో పాటు కుల గణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం రాహుల్ గాంధీ లోకసభ లో చేసిన పోరాటమే అని అన్నారు.

## కుందారం గణేష్ చారికి ఘనంగా సత్కారం




సికింద్రాబాద్,జూన్ 19(వాయస్ టుడే ప్రతినిధి): 40 సంవత్సరాలుగా విశ్వబ్రాహ్మణ బీసీ సమాజానికి సేవలందిస్తున్న బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ గారికి ఘనంగా సత్కారం జరిగింది. శ్రీ శాంతి కృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో విశ్వ కళావైభవం ఇంటర్నేషనల్ కల్చరల్ సెలబ్రేషన్స్ పేరిట 1111వ ప్రోగ్రాం రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం తో పాటు దేశవ్యాప్తంగా బీసీలు అభివృద్ధి చెందాలనే ఆకాంక్షతో అనేక కార్యక్రమాలు చేపడుతున్న కుందారం గణేష్ చారిని అడిషనల్ కలెక్టర్ వెంకట చారి సమక్షంలో శాలువా మెమోటోతో సత్కరించారు. అనంతరం గణేష్ చారి మాట్లాడుతూ సమాజంలో అందరికీ అండగా నిలబడేది విశ్వబ్రాహ్మణుల జాతి ఒకటేనని తెలిపారు. జాతిలో ఉన్న జాతి రత్నాలను గుర్తించి వారిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శాంతి కృష్ణ సేవా సమితి ఏర్పాటు చేసి జాతి రత్నాలను గుర్తించి సన్మానించే కార్యక్రమాన్ని చేపట్టిన శాంతి కృష్ణను అభినందించారు. ఎమ్మెల్సీ మధుసూదనాచారి, సిరికొండ మధుసూదనా చారి, వేలు ఆనంద్, పద్మచారి, గౌరీ శంకర్, కిరణ్ కుమార్,దూపాల వెంకటేశ్వరరావు సత్కార కార్యక్రమానికి హాజరై మాట్లాడారు.

# బస్తీలలో, స్లం ప్రాంతాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు

### :- మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి పట్టణ 23వ వార్డులో ఇందిరానగర్ అరుంధతి యూత్ కమిటీ హాల్ వద్ద యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ను స్థానిక మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ కుక్కదువు సోమయ్య స్థానిక మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ పాల్గొని బస్తి ప్రజలకు డాక్టర్లు నిర్వహిస్తున్న వైద్య పరీక్షలను టెస్టులను,మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 18 నెలలలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ మరి ముఖ్యంగా పేద ప్రజలు అనారోగ్యాల గురైతే ప్రైవేట్ ఆసుపత్రిలలోకి వెళ్లి వైద్యం చేయించుకోలేని దుస్థితిలో ఉన్నవారికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులలో అనేక రకాల నూతన మౌలిక వసతులు కల్పిస్తూ టెస్టులు గాని ఎక్రేలు గాని సిటీ స్కానింగ్ గాని డయాలసిస్ గాని అందుబాటులో డాక్టర్లను ఉంచి మంచి వైద్యం అందించడంతోపాటు మాత్రాలను కూడా అందించడం జరుగుతుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ వారు పేద ప్రజల కోసం ప్రత్యేకంగా బస్తీలలో, స్లం ఏరియాలలో పేద రోగులకు వయోవృద్ధులకు మంచి వైద్యం అందించాలని స్థానిక నాయకుల సహకారంతో బస్తీలలోనే మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి ఇక్కడనే బిపి, షుగర్, టిబి టెస్టులు చేయడం మరి ముఖ్యంగా మంచి డాక్టర్లతో వైద్యం అందించడం వెంటనే మాత్రలు అందించడం హార్షనీయమని అన్నారు. ఈమెడికల్ క్యాంపును ఏర్పాటు చేసిన స్థానిక మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ కి మరి ముఖ్యంగా యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ పట్టణంలో మరిన్ని కాలనీలలో స్లమ్ ఏరియాలలో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని మీకు కావాల్సిన మౌలిక వసతులు మేం కల్పిస్తామని అన్నారు.



## డివిజన్ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

### ఏనుగుల తిరుపతి



కంటోన్మెంట్: జూన్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి) ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో గత కొన్నాళ్ళుగా పాలన పడకేసిందని బిజెపి నాయకుడు ఏనుగుల తిరుపతి విమర్శించారు. డివిజన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ. స్థానిక ప్రజల బాగోగులు పట్టించుకోకపోవడంతో ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ సమస్యల వలయంలో చిక్కుకున్నట్లు అయన తెలిపారు. అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు అందించడం చేతకాక 15 ఏళ్లుగా ప్రాతినిధ్యం వహిస్తూ సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడిగా పూర్తిగా విఫలమయ్యాడని అన్నారు ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ ప్రజలే బాహాటంగా చెబుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రజల ఆదరణ కోల్పోయిన నాయకుడిగా ఆగ్రహానికి లోనై దిగజారి మాట్లాడుతున్నారని అన్నారు. రాజకీయ ప్రత్యర్థిగా ఉన్న తనను తక్కువ చేసి మాట్లాడడం, కంటే 15 సంవత్సరాలుగా డివిజన్లో ఎంత అభివృద్ధి చేశారో వెనక్కి తిరిగి చూసుకోవాలని అన్నారు. దిగజారే విధంగా వ్యవహరించడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నట్లు తిరుపతి స్పష్టం చేశారు. భారతీయ జనతా పార్టీ దేశంలోనే అత్యధికంగా సభ్యత్వాలు కలిగిన ఏకైక పార్టీగా నిలిచిందని ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి మునిగే నావ లాగా తయారయిందని ఎద్దేవా చేశారు.బి ఆర్ ఎస్ పార్టీ దయనీయ పరిస్థితికి తోడు డివిజన్లో అభివృద్ధి పనులు జరగక సమస్యలు ఎక్కువకావడంతో ఆగ్రహం కట్టలు తెంచుకుంటున్నట్లు అయన పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నోచుకోని పరిస్థితి డివిజన్లో నెలకొందని బిజెపి తరఫున ఈ అంశాన్ని లేవనెత్తడంతో హుటాహుటిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు 100 పడగల ఆసుపత్రికి కేటాయించాలని మేడ్చల్ కలెక్టర్ ను కలవడం బిజెపి విజయానికి తొలి మెట్టని అన్నారు. రాజకీయాలలో విమర్శలు ప్రతి విమర్శలు ఉంటాయి తప్ప వ్యక్తిగత విమర్శలకు తావుండదని హితవు పలికారు. డివిజన్లోని పలు బస్తీలో పర్యటించినప్పుడు వివిధ సమస్యలు తమ దృష్టికి వస్తున్నాయని డ్రైనేజీ సమస్యలతో పాటు ఓపెన్ మాన్ హెూల్స్, 20 సంవత్సరాల క్రితం వేసిన రోడ్లు ఇప్పటికీ కొన్ని కాలనీలలో అలాగే ఉన్నాయని వీళ్ళేమో అభివృద్ధి చేశామని ప్రగల్బాలు పలుకుతూ అవాకులు చివాకులు పేల్చడం సిగ్గుచేటని అన్నారు. తన స్థాయికి తగ్గట్టు హుందాగా మాట్లాడి రాజకీయాలలో నైతిక విలువలను పెంచుకుంటే బాగుంటుందని అన్నారు. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో బిజెపి గెలవడం ఖాయమని తెలిపారు.



## వాసాలమర్రి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ఉత్తర్వులు, పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: కేసీఆర్ దోస్తు వాసాలమర్రి అగవ్వకు మొదటగా ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ తో పాటు లక్షరూపాయల సహాయం అందజేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ఉత్తర్వులను తెలంగాణ రాష్ట్ర గృహనిర్మాణం సమాచార ప్రజా సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య , భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పంపిణీ చేశారు. గత ప్రభుత్వం లో వాసాలమర్రిని కేసీఆర్ దత్తత తీసుకుంట అని చెప్పి గ్రామాన్ని అధోగతి పలు చేశారు. నా దోస్తు అగవ్వ అని చెప్పి ఆకుల అగవ్వను ఆగం చేసి గ్రామంలో మొండి గోడలనే మిగిలిచ్చారు. ..అందుకే ఈ ప్రజా ప్రభుత్వంలో వాసాలమర్రి గ్రామంలో ముందుగా కేసీఆర్ దోస్తు ఆకుల అగవ్వకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందజేసి ఇల్లు నిర్మాణానికి మొదటగా లక్ష రూపాయలను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.



## కవయిత్రి గాయని మిర్యాల లక్ష్మికి సన్మానం

వాయిస్ టుడే/యాదగిరి గుట్ట: హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో కవయత్రి గాయని తెలంగాణసారస్వత పరిష్యత్తు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కవిసమ్మేళనంలో ఆధ్యాత్మిక కవయిత్రి , గాయని యాదగిరిగుట్ట వాస్తవ్యులు మిరియాల లక్ష్మీ ప్రముఖకవి అధ్యాపకులు శ్రీ నాళేశ్వరంశంకరం ఘన సన్మానం చేసినారు.

## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



జమ్మికుంట జూన్ 19 (వాయిస్ టుడే): జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, యువజన కాంగ్రెస్ జాతీయ చైర్పర్సన్ రాహుల్ గాంధీ యొక్క జన్మదిన వేడుకలు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజక వర్గ ఇంచార్జి ప్రణవ్ ఆదేశాల మేరకు పట్టణం లోని గాంధీ చౌరస్తా లో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి మాట్లాడుతూ రాహుల్ గాంధీ కి దేశ ప్రధానిగా రెండుసార్లు అవకాశం వచ్చిన కూడా వదిలేసి ఈ దేశ ఆర్థిక ప్రతిష్ట కోసం మన్మోహన్ సింగ్ ని ప్రధానమంత్రిగా చేసి ఆర్థిక వ్యవస్థను చక్కపెట్టే కార్యక్రమం చేశారు అని, జోడోయాత్ర తో దేశం మొత్తం పాదయాత్ర చేసి ఇప్పుడున్న నిరుపేద కుటుంబాల కోసం ఎలాంటి సంస్కరణలు తీసుకురావాలని తెలుసుకొని ఈ దేశంలో పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఆ ప్రాంతంలో తన ఆలోచన విధానాలతోని ఆ రాష్ట్రాల్లో ముందుకెళుతున్నాయి అని, రానున్న రోజుల్లో దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ అవుతారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూర్య, పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట స్వప్న, మాజీ కౌన్సిలర్స్ దేశిని సదానందం, శ్రీహరి, పిట్టల రమేష్, దొడ్డె సదానందం, కాంగ్రెస్ నాయకులు ముద్దమల్ల రవి, పాతకాల అనిల్, లింగారావు, పోతుల శ్రీనివాస్, మైస మహేందర్, పోతిరెడ్డి మల్లయ్య, ఎండి సలీం, యువజన నాయకులు దొడ్డే నవీన్, శ్రీకాంత్, రాజకుమార్, గడ్డం రమేష్, మహేష్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజలలో విప్లవాత్మక మార్పుకు రాహుల్ గాంధీ కారణం అయ్యాడు

సికింద్రాబాద్, జూన్ 19 (వాయస్ టుడే ప్రతనిధి): సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆశీస్సుల వల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఎస్సీ,ఎస్టీ, బీసీలకు సామాజిక, సాంఘిక, ఆర్థిక రాజకీయ రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నారని ఇల్లందు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు సుజాత మంగీలాల్ నాయక్ తెలిపారు. ఈ మేరకు ఏఐసీసీ అగ్రనేత ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద ఆల్ ఇండియా ట్రైబల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సుజాత మంగీలాల్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసే రాహుల్ గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాహుల్ గాంధీ నాయకత్వంలో మొట్టమొదటిగా తెలంగాణ రాష్ట్రంలో బీసీల జనాభా లెక్కలు సేకరించి రాజకీయ రంగంలో 42 శాతం రిజర్వేషన్ కల్పించిన మొట్టమొదటి రాష్ట్రం తెలంగాణ అన్నారు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లడానికి భారత రాజ్యాంగాన్ని రక్షించడానికి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే కార్యక్రమాల ద్వారా ప్రజలలో ఒక విప్లవాత్మక మార్పుకు రాహుల్ గాంధీ కారణం అయ్యాడని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా జరిగిన తెలంగాణ రాష్ట్ర పోరాటంలో ఎందరో నిరుద్యోగులు, విద్యార్థులు అమరులై ప్రాణాల అర్పిస్తుంటే ఆనాడు సోనియా గాంధీ చలించి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించి నిరుద్యోగుల పాలిట దేవతగా నిలిచారని కొనియాడారు. అలాంటి సోనియాగాంధీ కడుపులో పుట్టిన రాహుల్ గాంధీకి ఉస్మానియా యూనివర్సిటీలో చదువుకుంటున్న నిరుద్యోగులు మద్దతుగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో చందులాల్ రాథోడ్, భాస్కర్ నాయక్, గోపి నాయక్, ప్రవీణ్ నాయక్, సైదా నాయక్, మాజీ సర్పంచ్ భాస్కర్ నాయక్, నాగ, రమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో అతిపెద్ద లగ్జరీ క్లబ్‌హౌస్ 'క్లబ్ ఒడిస్సీ'ని ఆవిష్కరించిన రాజపుష్ప ప్రాపర్టీస్

దక్షిణ భారతదేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్‌లలో ఒకటైన రాజపుష్ప ప్రాపర్టీస్, జూన్ 15న నార్సింగిలోని తమ ప్రధాన నివాస సముదాయం – రాజపుష్ప ప్రావిన్షియాలో హైదరాబాద్‌లోని అతిపెద్ద లగ్జరీ క్లబ్‌హౌస్ క్లబ్ ఒడిస్సీని (Club Odyssey) ఘనంగా ప్రారంభించినట్లు ప్రకటించింది. 1,00,000ం చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న క్లబ్ ఒడిస్సీ, నివాసితుల కోసం ఆరోగ్యం, ఫిట్‌నెస్, విశ్రాంతి, సాంస్కృతిక అనుభవాల అసాధారణ సమ్మేళనాన్ని అందిస్తూ ప్రావిన్షియా సామాజిక మరియు జీవనశైలి కేంద్రంగా మారనుంది. ప్రారంభ కార్యక్రమానికి పద్మభూషణ్ అవార్డు గ్రహీత మరియు జాతీయ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ ముఖ్య అతిథిగా, రాజపుష్ప ప్రాపర్టీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి గౌరవ అతిథిగా విచ్చేశారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మరియు ఔటర్ రింగ్ రోడ్ (ORR)కి కొన్ని నిమిషాల దూరంలో వ్యూహాత్మకంగా ఉన్న రాజపుష్ప ప్రావిన్షియా 23.75 ఎకరాల విస్తీర్ణంలో 3,498 ప్రీమియం అపార్ట్‌మెంట్లతో కూడిన మాస్టర్-ప్లాన్డ్ కమ్యూనిటీ. మొదటి దశ (1,908 యూనిట్లు) 95% అమ్ముడైపోగా, రెండవ దశ (1,590 యూని ట్లు) రాబోయే 6–9 నెలల్లో అప్పగించడానికి సిద్ధంగా ఉంది. ఈ ప్రాజెక్ట్ హైదరాబాద్ లగ్జరీ రియల్ ఎస్టేట్ రంగంలో ఇప్పటికే ఒక కీలక మైలురాయిని సాధించింది.

# గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు హ్యాండీ డిక్షనరీల పంపిణీ



ఇల్లందకుంట, జూన్ 19 (వాయిస్ టుడే): గురువారం రోజున హుజరాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు జాతీయ పటనా దినోత్సవం పురస్కరించుకొని ఇల్లందకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో 9, 10 చదువుతున్న 90 మంది విద్యార్థులకు హాండీ డిక్షనరీలను గంగిశెట్టి జగదీశ్వర్ (రిటైర్ టీచర్ )పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు, సమాజంలోని పేదలకు ఈ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు గత 15 సంవత్సరముల నుండి దాదాపు 45 లక్షల రూపాయలు సొంత నిధులు సమాజసేవ కార్యక్రమాలకు వినియోగించడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయుటకు స్టీల్ ప్లేట్లను, ఆర్ఫన్ విద్యార్థులకు నోటుబుక్కులను, పరీక్ష ప్యాడ్ లను అందించడం, గణిత సైన్స్ టాలెంట్ టెస్టులు నిర్వహించి బహుమతులు అందించడం, పదవ తరగతిలో మంచి జిపిఏ సాధించిన విద్యార్థులకు అవార్డ్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. సమాజంలోని పేదలకు వస్త్ర దానములు చేయడం, రోగస్థులకు మెడిసిన్ కొరకు ఆర్థిక సాయం చేయడం, విద్యావంతులకు గ్రూప్స్ మెటీరియల్ అందించడం, చదువులలో ముందుండి ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు పై చదువులు చదువుటకు కొంత ఆర్థిక సాయం అందించడం, అనారోగ్యంతో మంచానికే పరిమితమై పూట గడవని వారికి గాసము అందించడం, ఎండాకాలంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందించడం లాంటివి చాలా కార్యక్రమాలు చేయడం జరిగినది అని తెలిపారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ శరీరానికి వ్యాయామము ఎంత అవసరమో మనసుకు చదవడం కూడా అంతే అవసరమని, చదవడం వల్ల జ్ఞాపకశక్తి, ఏక్రాగ్రత పొందడమే కాకుండా మెదడు యొక్క సామర్థ్యం పనితీరు మెరుగు పడతాయని తెలియజేశారు.




## జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 19: జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు బోయినపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా అధ్యక్షుడు పట్నం ప్రసాద్ ఆధ్వర్యం లో కార్యవర్గ సభ్యులు గంగాధర లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు అనంతరం ఎమ్మెల్యే నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే సన్మానించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జర్నలిస్టుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు అర్హులైన ప్రతి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయించడంతోపాటు మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించే విధంగా త్వరలోనే చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నల్లగొండ వేణుగోపాల్, ఉపాధ్యక్షులు గడ్డం తిరుపతి , గజ్జెల శ్రీనివాస్ కార్యదర్శి అతికం రాజశేఖర్ సంయుక్త కార్యదర్శి కూస రవి , శ్రావణపల్లి గణేష్ ఉన్నారు



## ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..

**రాజ్యాంగ పరిరక్షకుడు రాహుల్ గాంధీ..**

**హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జన్మదిన వేడుకలు**

హుజురాబాద్ జూన్ 19 (వాయిస్ టుడే): దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ,ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఏఐసీసీ అగ్ర నాయకుడు,ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి,కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.అనంతరం వారు మాట్లాడుతూ భారత్ జోడో న్యాయ్ యాత్ర ద్వారా అందరికీ చేరువై అన్ని వర్గాల సమస్యలను తెలుసుకొని తెలంగాణలో కులగణన ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేశారని అన్నారు.రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ పట్టణ,మండల అధ్యక్షులు,మార్కెట్ కమిటీ చైర్మన్,డైరెక్టర్లు,యువజన విభాగం,మహిళా అధ్యక్షురాలు,యువజన కాంగ్రెస్,ఎస్సీ ఎస్టీ మైనారిటీ సేవాదళ్ అనుబంధ సంఘాల అధ్యక్షులు,నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

## పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ ధ్యేయం

**మృతుని కుటుంబానికి లక్ష రూపాయల చెక్కు అందజేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**ఇచ్చిన మాట ప్రకారం మూడు రోజుల్లోనే ఆర్థిక సాయం**

**ప్రభుత్వపరంగా ఆదుకుంటాం ఎమ్మెల్యే హామీ**

**పిల్లల చదువుకు బరోస ఇచ్చిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 19: బోయినిపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన కుంటాల హరీష్ ఇటీవల ఆత్మహత్య చేసుకోగా వారి కుటుంబసభ్యులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరుపున లక్ష రూపాయల చెక్కులు అందజేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. తడగొండ గ్రామానికి చెందిన కుంటాల హరీష్ గత పది రోజుల క్రితం మృతి చెందగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గత మూడు రోజుల క్రితం వచ్చి మృతుల కుటుంబాన్ని పరామర్శించి కొంత నగదు ఆర్థిక సహాయాన్ని అందజేసి మళ్లీ ప్రభుత్వపరంగా ఆదుకుంటాము అని హామీ ఇచ్చి మూడు రోజుల్లోనే ప్రభుత్వ తరపున లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని నియోజకవర్గంలో ఎవరికి ఏ ఆపద వచ్చిన పెద్ద కొడుకుల అండగా ఉంటానని అన్నారు. కుటుంబాన్ని అన్ని విధాలు ఆదుకుంటామని వారి పిల్లల విద్యకు తర్వాత సహకారం అందిస్తానని మాట మృతుని తల్లి ప్రమీల మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం తరఫున లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు రుణపడి ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, బోయినపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి,సెస్ డైరెక్టర్ కొట్టపెల్లి సుధాకర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి,మాజీ ఎంపీపీ బోలుమల శంకర్, తడగొండ మాజీ ఎంపీటీసీ సభ్యులు ఉయ్యాలా శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కౌడగాని వెంకటేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏనుగుల అనిల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడి శేఖర్ రెడ్డి, మెరుపుల మహేష్,సోషల్ మీడియా ఇంచార్జి శాలివాహన శ్రీనివాస్, మాజీ ప్రజా ప్రతినిధులు అక్కనపెల్లి ఉపేందర్, సంబ లక్ష్మిరాజ్యం,కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట లచ్చయ్య, ఎండీ హుస్సేన్, మండల శ్రీనివాస్,కొప్పుల నగేష్,కట్ట బాబు, మహేష్ మరియు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు



జమ్మికుంట జూన్ 19 (వాయిస్ టుడే): యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి మరియు హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు జమ్మికుంట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా, జమ్మికుంట పట్టణ మరియు మండల యూత్ కాంగ్రెస్ పక్షాన రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడు, 150 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి నాలుగవ తరం వారసులు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ దేశానికి స్వాతంత్రం వచ్చిన 75 యేళ్లలో దాదాపు 50 ఏళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిందని అన్నారు. రాహుల్ గాంధీ 2004లో భారత రాజకీయాల్లోకి ప్రవేశించి ఎంపీగా గెలిచి, ఆ తదుపరి ఎఐసిసి అధ్యక్షులుగా యువ నాయకత్వాన్ని వహించారన్నారు. భారత్ జోడో యాత్ర పేరిట కాశ్మీర్ టు కన్యాకుమారి వరకు 3500 కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేసి, అదే విధంగా న్యాయ యాత్ర ద్వారా పేద అట్టడుగు మరియు వెనుకబడిన ప్రజల కోసం ప్రజాస్వామ్యాన్ని తిరిగి పొందడానికి జై భీమ్, జై బాపు, జై సంవిదాన్ అనే కార్యక్రమంతో ప్రజలకు రాజ్యాంగం యొక్క గొప్పతనం తెలవాల్సిన అవసరం ఉందని, దాని కోసం ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. రేపటి ఉజ్వల భవిష్యత్తు కోసం భారతదేశ ఆకాంక్షలను నెరవేర్చే నాయకుడు రాహుల్ గాంధీ అని రానున్న రోజుల్లో ఈ దేశ ప్రజల ఆశీర్వాదంతో వారిని ప్రధానమంత్రిగా చూడబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు, కార్యదర్శి దొడ్డె సంధ్య నవీన్, పింగిలి చైతన్య రమేష్, అసెంబ్లీ కార్యదర్శి పాతకాల రమేష్, రోమాల రాజ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శి యేబుషి అజయ్, పైడిపల్లి వెంకటేష్, నాయకులు జావిద్, సూర్య రెడ్డి, ఇల్లందుల శివ, బండి పవన్, అష్రఫ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## కమలాపూర్ కాసింపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందజేసిన ప్రణవ్

- కాసింపల్లిలో కళ నెరవేరిన వేల లబ్ధిదారుల్లో ఆనందం.
- దేశరాజ్ పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలన..
- పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక..

కమలాపూర్ జూన్ 19 (వాయిస్ టుడే): దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఇళ్లకు ముగ్గు పోసి ఇళ్ల పట్టాలు అందజేస్తుండడంతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కళ్ళలో ఆనందం వెల్లివిరుస్తుంది. కమలాపూర్ మండల కేంద్రంలోనీ కాసింపల్లిలో తొమ్మిది మంది లబ్దిదారులకు ముగ్గు పోసి,కొబ్బరి కాయ కొట్టి,ఇళ్ల పట్టాలను అందజేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో ఎలక్షన్ క్యాంపెనింగ్ ఇక్కడికి వచ్చినప్పుడు గుడిసెల్లో నివసిస్తున్న వారిని చూసానని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పామని ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడతలో ఇళ్లు మంజూరు చేశామని మరో విడతలో మరిన్ని ఇళ్లు మంజూరు చేపిస్తామని తెలిపారు. మండలానికి కూత వేటు దూరంలో ఉన్న అప్పుడు మంత్రిగా,ఎమ్మెల్సీగా ఉండి ఎవరు ఏం చేయలేకపోయారని, కనీసం ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వలేదని,ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లు ఇస్తున్నామని అన్నారు. అనంతరం ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న దేశరాజ్ పల్లి గ్రామంలోని 150 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు, లబ్దిదారులతో మాట్లాడి నిర్మాణం ఎలా జరుగుతుంది,డబ్బులు సకాలంలో పడుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ ఝాన్సీ,డైరెక్టర్లు,కమలాపూర్ మండల నాయకులు,సీనియర్ నాయకులు,యూత్ నాయకులు,గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు..

**కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక..**

కమలాపూర్ మండల కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు చూసి,ప్రణవ్ నాయకత్వాన్ని బపరుస్తామని పార్టీలో చేరిన వారు తెలిపారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలను చైతన్య వంతులను చేయండి

### - మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్

జమ్మికుంట జూన్ 19 (వాయిస్ టుడే): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆర్పిలను ఆదేశించారు. గురువారం అర్పిలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి కమిషనర్ మాట్లాడుతూ మెప్మా, అర్పిలు ప్రతి సమాఖ్య మీటింగ్ లో, సంఘం మీటింగ్ లో ఒక ప్రత్యేక అంశంగా డ్రై డే అనే కార్యక్రమాన్ని చేర్చి, ప్రతి ఒక్కరికి నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలన్నారు. టైర్ ల మధ్యలో, కొబ్బరి బొండాలలో, కూలర్ లలో నీరు నిల్వ ఉన్న చోట నీరును తొలగించి శుభ్ర పర్చాలని ఆయన అన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో దోమలు వృద్ధి చెంది, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులకు గురయ్యే ప్రమాదం అధికంగా ఉందన్నారు. ఈ విషయంపై అర్పిలు విధిగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ వికాస్, సి.ఎల్.అర్పిలు మంజుల, జ్యోతి, టి.ఎల్.ఎఫ్.ఆర్పీ సరళ, అర్పిలు పలువురు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

రాయికల్( వాయిస్ టుడే ): రాయికల్ పట్టణంలో గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఇట్టి సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశానికి మార్గదర్శనం చేయగలిన యువ తేజం రాహుల్ గాంధీ అని ఆయన దెబ్బకు బిజెపి ఇతర పార్టీలతో జట్టు కట్ట వలసి దుస్థితి వచ్చిందని అన్నారు.దేశ స్వతంత్ర అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వాలు రక్షణ రంగంలో భారత్ ను ఒక అజేయశక్తి గా నిలిపాయన్నారు.యువతకు ఉద్యోగాలు కల్పించల్సిన కేంద్ర ప్రభుత్వం యువతను నిరాశకు గురిచేస్తోందని ఆరోపించారు.నిరుద్యోగ సమస్యను గుర్తించడంలో కేంద్రం ప్రభుత్వం విఫలమైందన్నారు. దేశంలో సుస్థిరమైన ప్రజా పాలన అందించగల ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ అని మత చాందస వాదులు మతాల పేరు చెప్పి ఎంత గెలిచే ప్రయత్నం చేసిన బడుగు బలహీనవర్గాల సంక్షేమం పట్ల ఆలోచన గలిగిన రాహుల్ గాంధీ దేశంలోనే అత్యున్నతమైన నాయకుడిగా పేరుపొందిరని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ,మండల అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షాకీర్,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, యూత్ కాంగ్రెస్ మండల,పట్టణ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి,బత్తిని నాగరాజు,నాయకులు ఎద్దండి భూమారెడ్డి,కొయ్యేడి మహిపాల్ రెడ్డి,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,వాసం దిలీప్,కొమ్ముల ఆదిరెడ్డి,కడకుంట్ల నరేష్,అశోక్,మోబిన్,మండ రమేష్, రాకేష్ నాయక్,తలారి రాజేష్,బాపురపు రాజీవ్,జక్కుల సాగర్,రాజేష్,నరసింహారెడ్డి,ఆనంద్,పాసం భూమయ్య,పల్లికొండ రమేష్,కాటి పెల్లి రాజశేఖర్, రాజేందర్,రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

## శారీరక మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచే అద్భుత సాధనమే యోగ

హుజూర్ నగర్ జూన్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): యోగా శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఉపయోగించే ఒక ప్రాచీన సాధనమని ఆయుష్ యోగ శిక్షకులు రామా%శీ%జిరెడ్డి,యం. రామారావు తెలిపారు. గురువారం రోజు హుజూర్ నగర్ మండలం లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలకు యోగ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడుతూ ధ్యానం, యోగ మానసిక ఒత్తిడిని తగ్గించడంలో, బలాన్ని పెంచడంలో, నిద్రను మెరుగుపరచడంలో మరియు ఏకాగ్రతను పెంచడంలో సహాయపడుతుందనీ యోగా రక్తపోటు మరియు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని పెంచడమే కాక శ్వాసకోశ ఆరోగ్య శరీర సమతుల్యతను మెరుగుపరుస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో లింగగిరి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేణుగోపాల్ నాయక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ ,పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ నూర్జహాన్, ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలి

రాయికల్ (వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలో ప్రజల ఇండ్ల నుండి చెత్త సేకరణ చెయ్యడం లేదు దాంతో ఇబ్బందులు పడుతున్నారని బి ఆర్ ఎస్ నాయకులు పురపాలక సంఘం కమీషనర్ కు పిర్యాదు చేశారు, రానున్న వర్షాకాలం లో సీజనల్ వ్యాధులు రాకుండ ఆయిల్ బాల్స్ సిద్ధం చేసుకోవాలని,నీరు నిల్వ ఉండే ప్రాంతాలని గుర్తించి దోమలు వ్యాప్తి పెరగకుండా చూడాలని అన్నారు గతంలో బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఆరు ఆటోలు,రెండు ట్రాక్టర్ లు కొనుగోలు చేసి స్వచ్ సర్వేక్షన్ లో రాయికల్ పట్టణంకు అవార్డులు కూడా వచ్చాయని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పట్టణం ఆపరిశుభ్రతకు గురవుతున్నాయని ఇకనైన ,అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు .ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్ కుమార్,కార్యదర్శి మహేష్ గౌడ్ తాజా మాజీ కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి,మరంపల్లి సాయి కుమార్,కన్నాక మహేందర్,శ్రీరాముల సువర్ణ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.






## ప్రభుత్వ దవాఖాలలో యోగ దినోత్సవ వేడుకలు




వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 19 :అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి డిస్పెన్సరిలో ఆయుష్ యోగా శిక్షకులు శ్రీపతి కృష్ణహరి ,అఖిల కామన్ యోగా ప్రోటోకాల్ నిర్వహించారు.ఇందులో బోయిన్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కార్తీక్, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ (యునాని)షహాన బేగం , హెల్త్ సూపర్వైజర్ హేమలత ఫార్మసిస్ట్ రాజ్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్స్ అజీజ్ ప్రశాంత్ స్టాఫ్ నర్స్ మహేశ్వరి ఏఎన్ఎం ఉషదేవి, ఆశాలు శాంతా సరళ లత తదితరులు పాల్గొన్నారు. యోగా చేయడం వల్ల రోగాలు రాకుండా ఎలా ముందుగానే నివారించవచ్చు, శారీరకంగా , మానసికంగా ఆరోగ్యాన్ని ఎలా మెరుగు పరచవచ్చో యోగా శిక్షకులు క్షుణ్ణంగా వివరించారు.





# శోకసంద్రమైన ఊరు

## డాక్టర్ రవీందర్ రావుకు కన్నీటి వీడ్కోలు

### అంతిమసంస్కారాలకు హాజరైన ప్రముఖులు

బోయినపల్లి (వాయిస్ టుడే ప్రతినిధి) జూన్ 19: కరీంనగర్‌లోని ప్రముఖ డాక్టర్ చెన్నాడి రవీందర్ రావు అనారోగ్యంతో ఈ నెల 18న మృతిచెందాడు. అతని స్వగ్రామైన రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోరెం గ్రామానికి గురువారం బౌతికదేహాన్ని తీసుకువచ్చారు. దీంతో ఊరంతా ఒక్కసారిగా శోకసంద్రంగా మారింది. చివరిచూపు చూసేందుకు ఊరంతా కదిలివచ్చి కన్నీటివీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ వైద్య రంగంలో, సామాజిక రంగంలో ఆయన కృషి మహోన్నత మైనదని కొనియాడారు.

ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు ఉచితంగా వైద్య సేవలు అందించి వారి గుండెల్లో దేవుడయ్యాడని అన్నారు.

సొంత గ్రామమైన కోరెం గ్రామం లో అభివృద్ధి పనులకై కొంత భూమిని ధారాదాత్తంచేసాడని అన్నారు. ఆయన మృతి చెందిన విషయం తెలియగానే కోరెం గ్రామానికి చేరుకుని రవీందర్ రావు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి డాక్టర్ చెన్నాడి రవీందర్ రావు అంతిమ యాత్రలో దగ్గర ఉండి దహన సంస్కారాలు పూర్తి అయ్యే వరకు అక్కడే ఉన్నారు డాక్టర్ రవీందర్ రావు అక్క బావ లైన మహారాష్ట్ర మాజీ గవర్నర్, మాజీ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి చెన్నమనేని విద్యాసాగర్ రావు,వినోద దంపతులు, కూతురు అల్లుడు మాజీ ఎంపి బోయినిపల్లి వినోద్ కుమార్,మాదవి దంపతులతో పాటు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీజేపీ నాయకులు చెన్నమనేని వికాష్ రావు,సునీల్ రావు,ప్రతాప రామకృష్ణ లు ఘన నివాళులు అర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.









## ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులపై చర్యలు తీసుకోవాలి

### సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ డిమాండ్

సూర్యాపేట: ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మలుచుకొని విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం ప్రైవేట్ పాఠశాలలు మోపుతున్నాయని సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని పట్టణ పార్టీ కార్యాలయంలో జరిగిన వన్ టౌన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూప్రవేట్ కార్పోరేట్ పాఠశాలలు అనేక కోచింగ్ సెంటర్ల పేరుతోటి నవోదయ గురుకులం సైనిక్ పేర్లతోటి ఒలంపియాడ్, ఐపీఎల్, గ్లోబల్, %ఖ్రూా%. ఇంటర్నేషనల్ సీబీఎస్సీ గ్లోబల్స్ అనే ఆకర్షణీయమైన పేర్లతో మాయ చేస్తూ, యూకేజీ నుండి పదవ తరగతి వరకు విద్యార్థుల నుంచి పుస్తకాలు, టై,బెల్ట్‌లు, డ్రెస్‌లు, మరెన్నో పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నట్లు ఆరోపించారు. కొంతమంది యాజమానులు డొనేషన్ పేరిట నర్సరీ నుండి పదో తరగతి వరకు రూ.1,50,000 వరకు వసూలు చేస్తున్నారని, ఇది తల్లిదండ్రులపై తీవ్ర భారం పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్య హక్కు చట్టం ప్రకారం నిబంధనల ప్రకారం ప్రతి ప్రైవేటు పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఉచితంగా కనీసం 25% సీట్లు ఇవ్వాల్సిన నిబంధనను అన్ని ప్రైవేట్ పాఠశాలలు తప్పకుండా పాటించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు.జిల్లా విద్యా అధికారులు అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై తక్షణమే స్పందించి సంబంధిత యాజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు మామిడి పుల్లయ్య, అర్వపల్లి లింగయ్య, కప్పల సత్యం, మాధగోని మల్లేష్, ఒట్టే ఎర్రయ్య, శశిరేఖ, జయమ్మ, పిట్టల రాణి పాల్గొన్నారు.

## భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలి



### అసైన్మెంట్ భూములకు పట్టాలు ఇవ్వాలి.

### డిజిటల్ సర్వేను రద్దు చేయాలి.

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులుజి. నాగయ్య

కోదాడ/మునగాల: జూన్ 19(వాయిస్ టుడే ప్రతినిధి). భూమిలేని పేద వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వెంటనే అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య డిమాండ్ చేశారు. గురువారం మునగాలమండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి భూమిలేని పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి12000 వేల ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి16 నెలలు అవుతున్న నేటికీ ఇచ్చిన హామీని అమలు చేసిన పాపాన పోలేదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. భూభారతి లో అసైన్మెంట్ భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న డిజిటల్ సర్వేను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో లక్షలాదిగా ఉన్న ప్రభుత్వ భూములన్నింటినీ పేద వ్యవసాయ కార్మిక కుటుంబాలకు పంచి ఇవ్వాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో రాజకీయ జోక్యాన్ని నివారించాలన్నారు. దళిత, గిరిజన పేదలకు ఇంటి నిర్మాణానికి ఏడు లక్షలు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో లక్షలాదిగా ఉన్న వృద్ధులు వితంతులు వికలాంగులు ఒంటరి మహిళలు కొత్త పింఛన్లు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే కొత్త పింఛన్లు మంజూరు చేయాలన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఉపాధి పకాయలు విడుదల చేయాలన్నారు. ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకుందాం జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధికి నిధులు పెంచకుండా రెండున్నర లక్షలు ఉపాధి అవసరం ఉండగా బడ్జెట్ 86000 కేటాయించి ఉపాధిని నిర్వీర్యం చేసే చర్యలు చేపడుతుందని నాగయ్య అన్నారు పని ప్రదేశాలలో కూలీలకు నీడకు టెంటు, కూలీలకు నీడకు త్రాగడానికి మంచినీరు మెడికల్ కిట్టు చిన్నపిల్లల సంరక్షణకు ఆయాను ఉంచటం వంటి సౌకర్యాలు కల్పించాలి ఇలాంటి సౌకర్యాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వై పల్యం చెందాయని వారన్నారు. ప్రభుత్వం పని చూపకపోతే చట్ట ప్రకారం నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు.పనిచేసిన కూలీలకు వారం వారం డబ్బులు చెల్లించాలని కోరారు.మెట్ల వ్యవస్థను పునరుద్దించాలి ని అన్నారు.కేరళ వాపక్ష ప్రభుత్వం మోడలుగా పట్టణ ప్రాంత ప్రజలకు ఉపాధి పని వర్తింపజేయాలని పని దినాలు 150 రోజులకు పెంచాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు పెంచి నెలవారీగా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతకుముందు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు సతీమణి ములకలపల్లి కుమారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టి పెళ్లి సైదులు, సంగం జిల్లా ఉపాధ్యక్షులు కొదమగుండ్ల నగేష్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సోమపంగా జానయ్య, పోసన బోయిన హుస్సేన్, గుంజ వెంకటేశ్వర్లు, షేక్ సైదా హుస్సేన్, నారసాని వెంకటేశ్వర్లు, జంపాల స్వరాజ్యం, జిల్లా కమిటీ సభ్యులు గుండు సైదులు, ఆరే రామకృష్ణారెడ్డి, దోసపాటి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల 28న కట్కం సంగయ్య ఫంక్షన్ జాబ్ మేళా




కోరుట్ల.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి.జూన్19: జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ విలేకరుల సమావేశం నిర్వహించారు.

గతంలో దేశ వ్యాప్తంగా మూడు సాఫ్ట్ వేర్ ఉద్యోగాలలో తెలంగాణ వారికి ఒక్క ఉద్యోగం తప్పకుండా వచ్చేదని ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని చెప్పారు. ముఖ్యమంత్రికి మేధస్సు లేదు కానీ కృత్రిమ మేధస్సు గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.

రాష్ట్రంలోని యువతీ యువకులు రాష్ట్రంలో ఏం జరుగుతుందో గమనించాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు ద్వారా 11 సార్లు రైతుల ఖాతాల్లో డబ్బులు వేశారని, కరోనా సమయంలో ఎంత ఇబ్బంది ఉన్న రైతులకు ఇబ్బందులు కలగకుండా డబ్బులు ఇచ్చారని గుర్తుచేసిన ఆయన రేవంత్ రెడ్డి 2 సార్లు ఇవ్వడానికి కష్టపడుతున్నారన్నారు. బంకచర్ల గురించి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూర్చుని మాట్లాడికోవాలని చెప్పడం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి తగదని కేంద్ర మంత్రిగా తెలంగాణ కు మీరు ఏంచేస్తారో చెప్పాలన్నారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ జోక్యం చేసుకుని కేంద్ర ప్రభుత్వం ద్వారా తెలంగాణ కు న్యాయం చేసే విదంగా కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం గత 16 నెలల్లో అన్ని రంగాలలో వెనుకబడి పోతుందని రాష్టానికి మంచి చేసే విదంగా పని చేయాలని కోరారు. కల్వకుంట్ల కవిత బి.ఆర్.ఎస్ పార్టీలోనే ఉన్నారని కొందరు అనవసరంగా అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ కార్ కేసు విషయంలో కేటీఆర్ అరెస్ట్ కారనీ ఆ కేసులో ఏమీ లేదని ఇప్పటికే స్పష్టమైందని తెలిపారు. లైవ్ డిటెక్ట్ కు తాను సిద్ధమని కె.టి.ఆర్ చెప్పారని, అసెంబ్లీలో చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని కె.టి.ఆర్ చెప్పిన ముఖ్యమంత్రి ముందుకు రావడం లేదని స్పష్టంచేశారు.

## వైద్య సిబ్బందిని అభినందించిన రాష్ట్ర టీవీవీపీ కమిషనర్ డా. అజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

### వైద్య సిబ్బంది సేవలకు ప్రశంసలు

### మరింత అంకితభావంతో పనిచేయాలని పిలుపు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 19: జిల్లాలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి సిబ్బంది అద్భుతంగా సేవలను అందిస్తున్నారని రాష్ట్ర టీవీవీపీ కమిషనర్ డా అజయ్ కుమార్ ,జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు. మారుమూల ప్రాంతాలైన కూడా అంకిత భావం తో పని చేసి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని వారి సేవలను కొనియాడారు. గురువారం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన రాష్ట్ర టీవీవీపీ కమిషనర్ డా అజయ్ కుమార్ ఆసుపాత్రులలో అన్ని వార్డులను,ఓపి రూమ్స్, డయాలసిస్ వార్డ్, ఆపరేషన్ థియేటర్,ఫార్మసి స్టోర్ లను చూసి రోగులతో ఆసుపత్రిలో అందుతున్న సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు.యాభై పడకల ఆసుపత్రి అయినప్పటికీ వంద పడకల ఆసుపత్రి స్థాయి లో సేవలందిస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ తో కలిసి పాల్వంచ పట్టణం లో ఒక ఫంక్షన్ హాల్ లో జిల్లాలోని భద్రాచలం,చర్ల,అశ్వారావుపేట , బుర్గంపాడు , మణుగూరు,ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉత్తమ సేవలందించిన వైద్య సిబ్బంది కి ప్రశంస పత్రాలు అందించారు. ముందుగా చికిత్స పొంది ఆరోగ్యంగా ఉన్న వారీ నుండి అభిప్రాయాలు తెలుసుకున్నారు. సిబ్బంది మరింత బాధ్యతగా అంకిత భావం తో రోగులకు సేవ చేయాలని పిలుపిచ్చారు.జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో పవిత్ర మైనది అని ఆ వృత్తి లో వైద్య సిబ్బంది కు మాత్రమే ప్రాణాలు నిలబెట్టే అవకాశం ఉందన్నారు. కాబట్టి ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా సేవలు అందించాలన్నారు. జిల్లాలోని అన్ని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో సూపరింటెంట్లు,ఇతర వైద్య సిబ్బంది చాలా కష్టపడి పనిచేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ డా రవి బాబు,జిల్లాలోని వైద్య విధాన పరిషత్ సూపరింటెండెంట్ లు,నర్సింగ్ ,పారామెడికల్ ,సానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ బారికేడ్లను అందజేసిన మోక్ష్ డ్రెస్ యాజమాన్యం

మోక్ష్ డ్రెస్సెస్ యజమాని ప్రవీణ్ గారు ట్రాఫిక్ ఏసిపి సయ్యద్ మస్తాన్ అలీ, ఇన్స్పెక్టర్ ప్రసాద్, RI వినోద్, శేఖర్, SI రాహుమతుల్లా , RSI చంద్రశేఖర్ మరియు సిబ్బంది కి 20 ట్రాఫిక్ బారికేడ్లను అందజేసినారు ఇట్టి సందర్భముగా ఏసిపి మాట్లాడుతూ ఇట్టి బారికేడ్లను నిజామాబాద్ నగరములో ట్రాఫిక్ ను నియంత్రించడానికి, బందోబస్తులకు మరియు రోడ్ పైన ఇతర అవసముల కొరకు ఉపయోగిస్తామని తెలిపినారు మరియు ఇన్స్పెక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ మిగతా హాస్పిటల్స్ యాజమాన్యం మరియు వ్యాపార యజమానులు ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం కావాలని, ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని తెలిపినారు.





## వ్యవసాయ రంగంపై సెమినార్

హైదరాబాద్ ,జూన్ 19(వాయిస్ టుడే ప్రతినిధి): హైదరాబాదు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు సెమినార్ లో పాల్గొన్న సూర్యాపేట జిల్లా రైతు సంఘం నాయకులు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం అనంతరం సూర్యాపేట జిల్లా రాష్ట్ర కమిటీ చర్చల్లో పాల్గొని సూర్యాపేట జిల్లా రిపోర్ట్ ని ప్రవేశపెడుతున్న తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి, హాజరైన జిల్లా ప్రతినిధులు

## రూ. 7700.87 కోట్లు రుణ ప్రణాళిక

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 19: 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.7700.87 కోట్లు లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలి అని కలెక్టర్ కోరారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో బ్యాంకర్లు, జిల్లా అధికారులతో కలెక్టర్ జితేష్ వి. పాటిల్ డీసీసీ, డీఎల్ఆర్‌సీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్షిక రుణ ప్రణాళికను ఖరారు చేశారు. అలాగే గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ, పీఎం జీపీవై రుణాలు, ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల పథకాలకు సంబంధించి రుణ లక్ష్య పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, జిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. 2024-25 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకు రూ. 5242.49 కోట్ల కు గాను 3960.63 కోట్లు రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. వివిధ పథకాల్లో మంజూరైన రుణాల రికవరీపై శ్రద్ధ వహించాలని కోరారు. యువతకు ఉపాధి కల్పించే విషయంలో చొరవ చూపాలని బ్యాంకర్లకు సూచించారు. అనంతరం 2025-26 ఆర్థిక సంవత్సరం వార్షిక రుణ ప్రణాళికను రూ.7700.87 కోట్లతో కలెక్టర్ ఆవిష్కరించారు. వ్యవసాయ అవసరాల కోసం రూ.3838.00 కోట్లు ఎంఎస్ఎంఈ కింద రూ.847.80 కోట్లు, ఇతర రంగాలకు రూ.4,883.99 కోట్ల రుణాలుగా బ్యాంకర్లు అందజేయాలని కోరారు. రుణాల కోసం బ్యాంకులకు వచ్చే రైతులకు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించే పంటల సాగుపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న రైతు వేదిక వద్ద బ్యాంకు వారు శిబిరాలు ఏర్పాటు చేసి రైతులకు రుణ సహాయం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, పరిశ్రమల శాఖ మేనేజర్ తిరుపతయ్య, పశు సంవర్ధక శాఖ డిడి వెంకటేశ్వర్లు అన్ని బ్యాంకుల మేనేజర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

హుజూర్ నగర్ జూన్ 19 ( వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలో ఇందిరా సెంటర్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు మరియు హుజుర్నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ హుజుర్ నగర్ ముస్లిం మైనార్టీ నియోజకవర్గం అధ్యక్షులు షైక్ సైదా గౌడ సొసైటీ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణ గౌడ్ జక్కుల మల్లయ్య మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



## బ్రిలియంట్ వరల్డ్ పాఠశాలను ప్రారంభించిన ఎంఇఓ బాలు నాయక్

### - విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్‌ను అందించాలి

మిర్యాలగూడ జూన్ 19 (వాయిస్ టుడే) పట్టణంలోని రెడ్డికాలనిలో ప్రముఖ విద్యావేత్త బ్రిలియంట్ పాఠశాలల చైర్మన్ జగన్ సింగుపురం, మరియు వైస్ ఛైర్పర్సన్ స్వాతి జగన్ సింగుపురం గార్ల సారధ్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రిలియంట్ వరల్డ్ పాఠశాలను గురువారం మండల విద్యాధికారి బాలు నాయక్, పాఠశాల ప్రిన్సిపాల్ పుట్టల శ్రీనివాస్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బాలు నాయక్ మాట్లాడుతూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ తరగతి గదుల్లోనే పురుడుపోసు కుంటుందని అన్నారు. ప్రభుత్వ నిభంధనల మేరకు ఫీజులు నిర్ణయించాలని, అధిక ఫీజులు వసూలు చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకౌంట్స్ అధికారి ప్రభాకర్ రావు, టీచర్స్, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### దేశాన్ని పాలించే సత్తా గాంధీ కుటుంబానికే ఉంది!

### ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు




సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూన్-19వాయిస్ టుడే: కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, భావి భారత ప్రధానమంత్రి రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా సుల్తానాబాద్ పట్టణంలోని నెహ్రూ విగ్రహం వద్ద గురువారం స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశాన్ని పాలించే సత్తా గాంధీ కుటుంబానికి చెందిన ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీకే ఉందని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. పార్లమెంటులో కాంగ్రెస్ పక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగిందని దేశ భద్రత విషయంలో జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ నుండి మొదలు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ప్రతిసారి రాజీ పడలేదని స్పష్టం చేశారు. కానీ ఇటీవల కేంద్రంలోని బిజెపి ప్రధాన భాగస్వామ్య ఎన్డిఏ ప్రభుత్వం పాకిస్తాన్ యుద్ధం విషయంలో అవలంబించిన ధోరణి యావత్తు దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్తాన్ తో యుద్ధానికి సన్నద్ధం అయ్యే ముందు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారని, కానీ యుద్ధం విరమించే ముందు ఎలాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయో అందరికీ తెలిసిందే అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు అన్ని రాజకీయ పక్షాలు కేంద్రానికి ఇట్టి విషయంలో సంపూర్ణ మద్దతు ఇచ్చినప్పటికీ, ప్రధాని నరేంద్ర మోడీ అవలంబించిన వైఖరి ప్రజలను విస్మయానికి గురి చేసిందన్నారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా చేపట్టిన జూడో యాత్ర తో ఆయన పరిణితి చెందిన విధానం, నిబద్ధత, అంకుటిత దీక్ష, సత్తా దేశ ప్రజలందరూ గమనించారని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కుల గణన చేపడుతామని రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా తన వాణి వినిపించగా.. చివరకు నరేంద్ర మోడీ దిగి వచ్చి జన గణనతో పాటు కుల గణన చేపడుతామని పేర్కొన్నారని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. కానీ జన గణన ఉత్తర్వులలో కుల గణన ప్రస్తావన లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో కుల గణన చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే విజయరమణ రావు గారు స్పష్టం చేశారు. భావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీని చూసేందుకు దేశ ప్రజలు ఎదురు చూస్తున్నారని, ఇందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సన్నద్ధులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుక సతీష్, పట్టణ అధ్యక్షుడు పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, డి. దామోదర్ రావు, కుమార్ కిషోర్, పన్నాల రాములు, బిరుదు కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గాంధీ కుటుంబ అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## నీరుకుల్లలో న్యాయ విజ్ఞాన సదస్సు

### ౧చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

### ౧-జిల్లా లీగల్ అథారిటీ సెక్రటరీ స్వప్న రాణి

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూన్-19 వాయిస్ టుడే: సమాజంలో జరిగే నేరాలు తగ్గాలంటే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా లీగల్ అథారిటీ సెక్రెటరీ స్వప్న రాణి సూచించారు. గురువారం సుల్తానాబాద్ మండలంలోని నీరుకుల్ల గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించగా మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా లీగల్ అథారిటీ సెక్రటరీ స్వప్న రాణి మాట్లాడుతూ సమాజంలో యువత మద్యపానానికి అలవాటై మత్తులో ఉంటూ తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, యువతను దారిలో పెట్టాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. అంతేకాకుండా మహిళలు పిల్లల్ని పెంచి వారిని ప్రయోజకులను చేసే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు. మహిళలు లైంగిక వేధింపులకు, వరకట్న వేధింపులకు బలవుతున్నారని మైనర్ బాలికలపై లైంగిక వేధింపులు జరిగితే కఠిన చర్యలు ఉంటాయని ఫోక్సో కేసు వంటివి నమోదు చేసి కఠినంగా శిక్షించడం జరుగుతుందని అవగాహన కల్పించారు. నిరుపేదలు న్యాయవాదికి వారి సమస్యలపై ఫీజులు చెల్లించలేని పరిస్థితి ఉంటే కోర్టులో దరఖాస్తు చేస్తే సంబంధిత వ్యక్తికి ఎలాంటి డబ్బులు లేకుండా న్యాయ సేవాసాధికారిక సంస్థ ఆధ్వర్యంలో వాదించే విధంగా చర్యలు చేపట్టామని సూచించారు. ఫ్రీ లీగల్ సర్వీసును సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీనియర్ సిటిజన్స్ పట్ల వారికి తిండి పెట్టక బాగోగులు చూసుకోకుంటే తల్లిదండ్రులు రెవెన్యూ డివిజనల్ అధికారికి ఫిర్యాదు చేస్తే వారికి నెలవారీగా బత్యం చెల్లించే విధంగా ఆదేశాలు జారీ చేస్తారని ఒకవేళ కుటుంబ సభ్యులపై భూమి రిజిస్ట్రేషన్ చేస్తే దానిని రద్దు పరచే అవకాశం కూడా ఉంటుందని పేర్కొన్నారు. చిన్న చిన్న తగాదాల వల్ల జరిగే గొడవలతో కోర్టుల చుట్టూ తిరిగే అవకాశం లేకుండా సామరస్యంగా పరిష్కారం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలోన్యాయవాదులు మామిడిపల్లి శరత్ కుమార్, భాను కృష్ణ, ఝాన్సీ, గ్రామ స్పెషల్ అధికారి సచిన్ కార్యదర్శి సునీత తో పాటు పొ న్నం చంద్రయ్య గౌడ్, దాసరి సతీష్, రమేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ సంకల్ప సభ



హుజూర్ నగర్ జూన్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి) గురువారం రోజు భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్ పట్టణ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ అధ్యక్షతన కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పట్టణ స్థాయిలో సంకల్ప సభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా నాయకులు సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడ్డాక దేశవ్యాప్తంగా విప్లవాత్మకమైనటువంటి మార్పులు తీసుకొచ్చారని అన్ని రంగాలలో దేశాన్ని అభివృద్ధి చేశారని తెలిపారు. భారతదేశాన్ని విశ్వ గురువుగా చేయడమే లక్ష్యంగా మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పనిచేస్తున్నారని తెలిపారు. మోడీ ప్రధానమంత్రి అయ్యాక స్వచ్ఛభారత్ నుంచి మొదలుకొని ఉజ్వల యోజన, స్టార్టప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా లాంటి కార్యక్రమాలతో పాటు వికసిత్ భారత్ అయ్యేలా కృషి చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా ఈ దశాబ్ద కాలంలో జరిగినటువంటి అభివృద్ధి గతంలో ఎన్నడు జరగలేదని ఈ రోజున భారతదేశాన్ని ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాల సరసన చేర్చారని తెలిపారు. అదేవిధంగా ఈ దేశంలో పేద ప్రజలకు ఇండ్లు ఇవ్వడంతో పాటు రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి, అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు మరియు అన్ని రంగాలలో ఉన్న పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చులో బీమా యోజనలు తీసుకొచ్చి ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అభివృద్ధి ఫలాలు అందే విధంగా అలాగే ప్రతి పేదవాడు అభివృద్ధి చెందే విధంగా

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంకల్ప సభ కన్వీనర్ కంటు నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి గుండా గోపి, మేళ్ళచెరువు లక్ష్మణ్, మండల నాయకులు గుగులోత్ రవి నాయక్, బలవంత్ సింగ్, గుండా నాగరాజు, రంగనాథ్, జగన్, పులి నరసింహారావు, ములకలపల్లి ఉపేందర్ మరియు పోలింగ్ బూత్ అధ్యక్షులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనను సామాజిక బాధ్యతగా తీసుకుందాం - జ్ఞాన సమాజం నిర్మాణం కోసం కృషిచేద్దాం

### - హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ పిలుపు



వాయిస్ టుడే ప్రతినిధి జూన్ 20 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్రలో భాగం గా హుస్నాబాద్ మండలం లోని మహమ్మదాపూర్, నాగారం, ఉమ్మాపూర్, పోతారం (%౦%) గ్రామాలలో జేఏసీ మరియు ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది .తెలంగాణ సాంస్కృతిక కళాకారులు పాటలతో చైతన్యం కల్గించారు. అనంతరం జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలు, లోకజ్ఞానం లేనటువంటి విద్యార్థులకు, నూతన జీవితాలను ప్రారంభించే యువతక ఈ డ్రగ్స్ ను అంటిపెట్టుకొని రేపటి దేశానికి పాలకులుగా ,ఉద్యోగులుగా ,రాజకీయ నాయకులుగా ,పారిశ్రామికవేత్తలుగా ఎదగవలసిన యువత అర్థాంతరంగా చనిపోవడం కుటుంబాలలో కడువిషాదాన్ని నింపుతుందన్నారు.%జీూజ% కో ఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ సమాజాన్ని పట్టిపీడిస్తున్న సమస్య డ్రగ్స్అని ఆరోగ్యంగా, ఆర్థికంగా, సామాజికంగా కృంగిపోవడం ఈ దేశానికి మంచిది కాదని, దేశం లో నూటికి 26మంది ఏదో ఒక మాదక ద్రవ్యంకు అలవాటై బాధ పడుతున్నారని,అందుకే డ్రగ్స్ మహమ్మారిని మన దరికి చేరకుండా చైతన్య%శీ% పొందాలన్నారు. %జీూజ% కో ఆర్డినేటర్ ద్యాగల సారయ్య మాట్లాడుతూ ఒకవైపు దేశానికి పాకిస్తాన్, చైనా, ఆఫ్ఘనిస్తాన్ దేశాలతో యుద్ధం పొంచి ఉంటే మన దేశాన్ని కాపాడుకోవాల్సిన యువత మత్తుకు బానిసలై చనిపోవడం దేశ శక్తిని కోల్పోతున్నాం అని అన్నారు,తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ మాట్లాడుతూ పోలీస్, నార్కోటిక్,ఎక్సైజ్ శాఖలు డ్రగ్స్ ని అరికట్టడానికి ప్రయత్నిస్తున్నప్పటికి అది ఇంకా విజృంభించి పల్లెలు దాకా వచ్చింది కాబట్టి సమాజంలో ఉన్న ప్రతి వర్గం పార్టీలకతీతంగా ఏకమై డ్రగ్స్ నీ నిర్మూలించినప్పుడే యువత ను కాపాడుకున్న వాళ్ళం అవుతామని అన్నారు%జీూజ% నాయకురాలు గాండ్ల పద్మ మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని చదువుకు దగ్గరై జ్ఞానాన్ని పెంచుకోవాలని అన్నారు. జేఏసీ అక్కన్నపేట మండల ఇంచార్జ్ వేముల జగదీశ్ మాట్లాడుతూ డ్రగ్స్, బెట్టింగ్ ల వలన యువత నిర్వీర్యం అయి చైతన్య స్థాయి తగ్గిపోవడం వలన సమాజం అచేతనము అయి దేశం లో అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. %జీూజ% నాయకులు తాళ్లపల్లి ఆశీర్వాదం, ఉగ్గే శేఖర్ తాళ్లపల్లి ప్రభాకర్, సి. సి లు రవీందర్, అశోక్, పంచాయతీ కార్యదర్శి హరిబాబు, ప్రధానోపాధ్యాయులు మహేందర్ రెడ్డి, కొండూరి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ తోకల రవీందర్, నాగారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సంగ కుమార్, పోతారం మాజీ సర్పంచ్ బత్తిని సాయిలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పి. బాలయ్య, రాజమల్లయ్య, బొమ్మగాని రాజు, కేడికే తిరుపతి రెడ్డి, బీసీ ఐక్య వేదిక నాయకులు మార్క అనిల్ గౌడ్, కనకతార, మహిళ సంఘాల సభ్యులు, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు అరుణ, భాస్కర్, మహిళ సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలు తెలుసుకోవడం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం (కార్డెన్ అండ్ సెర్చ్) ముఖ్య ఉద్దేశం

**ప్రజల రక్షణ మరియు ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీ భద్రతాభావం కలిగించడం గురించి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం**

**పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం కోహెడ మండల కేంద్రంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం హుస్నాబాద్ ఏసిపి సదానందం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.**



వాయిస్ టుడే ప్రతినిధి జూన్ 20 హుస్నాబాద్ నియోజకవర్గం: సాయంత్రం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు రక్షణ పరంగా తీసుకోవలసిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏసిపి సదానందం మాట్లాడుతూ ప్రజల రక్షణ గురించి ప్రజలకు భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి మరియు ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని, పట్టణాలలో కాలనీలో గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరియు సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మహిళల రక్షణకు చట్టాలు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. నూతన చట్టాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

ఎలాంటి పేపర్లు లేని మోటార్ సైకిల్స్-(47), స్వాధీనం చేసుకోవడం జరిగింది. వాటికి సంబంధించిన పత్రాలు చూపించి తీసుకొని వెళ్లవచ్చని సూచించారు.

ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు ఆర్ సి, ఇన్సూరెన్స్, మరియు డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని తెలిపారు,ఎలాంటి పత్రాలు లేని వాహనాలు నడపవద్దని నడిపేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపినారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, ఈ మధ్యకాలంలో హెల్మెట్ లేక కొందరు యువకులు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగిందని హెల్మెట్ భారంగా కాకుండా బాధ్యతగా భావించి ధరించాలని సూచించారు.

గ్రామంలోఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ తిరుగుతున్న మరియు గ్రామంలో చుట్టుపక్కల గ్రామంలో ప్రభుత్వం నిషేధించిన గంజాయి, గుట్కాలు అమ్ముతున్నా కలిగి ఉన్న వారి సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలపాలని లేద డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, సైబర్ నేరగాళ్ల వలలో పడి ఎంతోమంది తమ విలువైన డబ్బులు పోగొట్టుకోవడం జరుగుతుంది. సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే బ్యాంకు సంబంధించిన వివరాలు, ఓటిపి తదితర నెంబర్లు ఎవరికీ తెలియపరచ కూడదు వాట్సఅప్ లలో అనుమానాస్పదంగా వచ్చే బ్లూ కలర్ మెసేజ్లను క్లిక్ చేయకూడదు సైబర్ నేరం జరిగిన వెంటనే %చీజ౯్రా%. పోర్టల్ (%ఖఖఖ.ఛఎఎవతీ-ఛతీఅఎవ.స్త్రశీజ.అఅ%) లో ఫిర్యాదు చేయడం బాధితులకు ఉన్న ఒకే ఒక గొప్ప ఆయుధం. టోల్ ఫ్రీ నెంబర్లు 1930 డయల్ 100, కాల్ చేయండి తదితర అంశాల గురించి గ్రామస్తులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, కోహెడ ఎస్ఐ అభిలాష్, హుస్నాబాద్ ఎస్ఐ మహేష్, అక్కన్నపేట ఎస్సై విజయభాస్కర్, హుస్నాబాద్ సర్కిల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## మహబూబ్ నగర్‌లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా జూన్ 19 :(పాలమూరు) కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా మహబూబ్ నగర్ డీసీసీ అధ్యక్షులు జి. మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి . టీజీ ఎం ఎఫ్ సి చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ మహబూబ్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి ,టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు మిథున్ రెడ్డి , సంజీవ్ ముదిరాజ్ , టీపీసీసీ కో ఆర్డినేటర్ దారా భాస్కర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి నాయకులు, మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్‌యు ఐ నాయకులు , మహిళా కాంగ్రెస్, ఎస్సి సెల్ , , బీసీ సెల్ , నాయకులు పాల్గొన్నారు.




## ఘనంగా జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు

వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 19: ప్రపంచ యోగ దినోత్సవన్ని పురస్కరించుకొని ముందస్తుగానే హన్మకొండ నక్కలగుట్టలోని వైబ్రే%శీ%ట్ అకాడమీలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని ప్రముఖ యోగా గురువు పోశాల శ్రీనివాస్ తెలియజేశారు.

ఈ సందర్భంగా విద్యార్థులతో యోగాలో భాగమైన ప్రాణాయామం, ఆసనాలు, సూర్య నమస్కారాలు చేయించడం జరిగింది. తదనంతరం మాట్లాడుతూ ఒకే భూమి - ఒకే ఆరోగ్యం అనే నినాదంతో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరగడం భారతీయులందరిగా మనం గర్వించదగ్గ విషయమని ఈ దేశంలో పుట్టినయోగ విశ్వవ్యాప్తం చేయడం అనేది చాలా గొప్ప విషయమని తెలియజేశారు. యువత యోగ చేయడం వల్ల మానసిక , శారీరక ప్రశాంతత కలుగుతుందని తద్వారా శక్తివంతమైన భారతవని వృద్ధి చెందుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం టిటిడి కార్యక్రమ నిర్వాహకుడు రామిరెడ్డి కృష్ణమూర్తి, వైబ్రే%శీ%ట్ అకాడమీ చైర్మన్ సిహెచ్ రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ టి. శేషు కుమార్, టి. సహజ, జి. షామిలి, గుమ్మడి రామ్ , యోగా సాధకులు శ్రీవిద్య రాజేష్ లు పాల్గొన్నారు.

## ప్రపంచ యోగా దినోత్సవం జయప్రదం కోరుతూ పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ ర్యాలీ

ఖమ్మం , జూన్ 19 ( వాయిస్ టుడే): ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ముందస్తుగా ప్రజలను చైతన్య వంతులు చేయడానికై పెవిలియన్ గ్రౌండ్ లోని నడక సాధకులు మరియు పాదం, వర్తమాన్ యోగా సెంటర్ వారు పెద్ద ఎత్తున యోగా ర్యాలీ మరియు మానవ హారాన్ని నిర్వహించారు. ప్రపంచ యోగా దినోత్సవం జయప్రదం చేయాలని పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రామనాథం, రాకమ్ శ్యాం బాబు, యోగా నిపుణులు సంధ్య పిలుపునిచ్చారు. యోగా సంబందించిన నినాదాలతో పెవిలియన్ గ్రౌండ్ నుండి మయూరి సెంటర్ మీదుగా పాత బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీగా వచ్చి మయూరి సెంటర్‌లో మానవ హారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామిణ వైద్యులు డాక్టర్ పిట్టల నాగేశ్వరరావు, విజయ్,వెంకట్,మందా వెంకటేశ్వర్లు, సావిత్రి,స్వరూపరాణి,భాగ్యలక్ష్మి, యోగా నిపుణులు మమత, వాణి మరియు కొండపల్లి జగన్,గిరి, షఫీ,భాస్కర్, నల్లమోతు వెంకటేశ్వరావు ,శ్రీనివాస్,సీతమ్మ,మాధవి తదితరులు పాల్గొన్నారు.

## నమ్మిన అన్నకు శటగోపం పెట్టిన తమ్ముడు

**-వ్యాపారంలో ఒక కోటి 37లక్షలు ముంచిన తమ్ముడు**

**-ఛాంబర్స్ ప్రతినిధులు పోలీసులు న్యాయం చేయాలి**

**-విలేకరుల సమావేశంలో బాధితుల వేడుకోలు**



వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 19 : వ్యాపారంలో నమ్మి క్యాష్ కౌంటర్ పై ఉంచినందుకు .కోటి రూపాయలకు పైగా మోసం చేయడమే కాకుండా బెదిరింపులకు పాల్పడుతున్న చల్ల సంపత్ పై తగిన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని చల్ల సాంబలింగం అనే బాధితుడు అధికారులను వేడుకున్నారు. గురువారం వరంగల్ వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితుడు చల్ల సాంబలింగం మాట్లాడుతూ తాను తన తమ్ముడు చల్ల సంపత్ తో కలిసి ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో 2016నుండి కేశవ ట్రేడర్స్ పేరుతో మిర్చి వ్యాపారం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ క్రమంలో తాను బయట విషయాలు చూసుకుంటుండగా తన తమ్ముడు చల్ల సంపత్ క్యాష్ కౌంటర్ పై కూర్చుని ఆర్థిక లావాదేవీలు చూసేవాడని అన్నారు. ఈక్రమంలో వ్యాపారంలో వచ్చిన రూ.24 లక్షల లాభం, 12లక్షల తక్ పట్టీల డబ్బులు 37లక్షల నగదు, ప్లాట్ల వ్యాపారంలో మరో 83 లక్షల రూపాయలు తన సొంతానిక వాడుకున్నారని అన్నారు. తనకు రావలసిన డబ్బులు అడిగితే తాను డబ్బులు ఇవ్వనని డబ్బులు అడిగితే మిమ్మల్ని చంపుతానని బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. దీంతో తాము చాంబర్ ఆఫ్ కామర్స్ జాయింట్ సెక్రెటరీ చక్రపాణి వద్దకు వెళ్లగా, అతను పంచాయతీ నిర్వహించి తన తమ్ముడి నుండి తనకు రూ. 20 లక్షల విలువ చేసే భూమి, రైతుల వద్ద నుండి రావలసిన మరో 10లక్షలు వచ్చేటట్లు తీర్మానం చేశారని అన్నారు. ఈపంచాయతీ తనకు నచ్చకపోవడంతో తాను మూడు నెలల క్రితం ఏనుమాముల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. చాంబర్ ఆఫ్ కామర్స్ జాయింట్ సెక్రెటరీ చక్రపాణి పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి పంచాయతీ తీర్మాన పత్రాన్ని పోలీసులకు చూపించగా పోలీసులు సైతం పెద్దలు చేసిన తీర్మానానికి కట్టుబడి ఉండాలని అంటున్నారని అన్నారు. దీంతో తాము విషయాన్ని అర్తి సెక్షన్ అధ్యక్షుడు లింగారెడ్డి వద్దకు వెళ్లగా లింగారెడ్డి సైతం చక్రపాణి చేసిన తీర్మానం ప్రకారమే నేర్చుకోవాలని లేని యడల నీ ఇష్టం ఉన్న చోటు చెప్పుకోవాలని నిర్లక్ష్యంగా మాట్లాడాలని ఆవేదన వ్యక్తం చేశారు. తాను వ్యాపారం కోసం అప్పుగా రూ.45 బ్యాంకులో, తెలిసిన వారి వద్ద నుండి మరో 45 లక్షలు అప్పుగా తీసుకున్నానని అన్నారు. తమ కూతురికి కట్నంగా ఇచ్చిన ఫ్లాట్ సైతం బ్యాంకులో కుదవబడి ఉందని తనకు రావలసిన డబ్బులు ఇవ్వాలని తన తమ్ముడిని ఎంత ప్రాధేయపడిన కనీస కనికరం చూపించకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. తన తమ్ముడి నుండి తనకు, తన కుటుంబానికి ప్రాణ భయం ఉన్నందున చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, పోలీసులు, జిల్లా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని లేనిదే తమ కుటుంబానికి ఆత్మహత్యలే శరణ్యమని వేడుకున్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని రోడ్డుపై వంటావార్పు

తొర్రూరు, జూన్ 19 వాయిస్ టుడే : తొర్రూరు డివిజన్ కేంద్రంలోని గోపాలగిరి రోడ్డులో గత ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు పంపిణీకి నోచుకోక ప్రస్తుతానికి నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన నిరుపేదలకు పంపిణీ చెయ్యాలని తొర్రూరు సిపిఎం మండల పార్టీ కార్యదర్శి యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ లను కేటాయించాలని తొర్రూరు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష 3వ రోజు వంటవార్పు కార్యక్రమం చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యుడు ఎండి యాకూబ్ మాట్లాడుతూ తొర్రూరు పట్టణ కేంద్రంలోని దుబ్బతండా సమీపాన గత ప్రభుత్వం అర్హులైన నిరుపేదల కోసం 280 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇండ్లను అర్హులైన పేదలకు ఇవ్వకుండా పూర్తిగా విస్మరించిందని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు ఇవ్వాలని గతంలో స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి, అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ వారు స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇండ్లను పంపిణీ చేయాలనే ఉద్దేశంతో నిరుపేదలతో కలిసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను మూడు రోజుల పాటు కొనసాగించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి వెంటనే స్పందించి అర్హులను గుర్తించి నిరుపయోగంగా ఉన్న 280 ఇళ్లను తక్షణమే నిరుపేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడల దశలవారీగా నిరసన కార్యక్రమాలు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు మార్క సాంబయ్య, తాళ్లపెల్లి వెంకటేశ్వర్లు, బోర స్వామి, ఉమ్మగాని యాకయ్య, పార్టీ నాయకులు తిమ్మిడి రవి, ఎండి నజీర్, శోభ, కడుదుల శ్రీలత, రెడ్డబోయిన అరుణ, కుర్ర వరలక్ష్మి, ఎండి అమీన, సరోజ, ఎండి షమీన, రాయగిరి పద్మావతి, రెడ్డబోయిన యాకమ్మ, పాల్గొన్నారు.



## పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్ట పనులను పరిశీలించిన సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

వాయిస్ టుడే ప్రతినిధి జూన్ 20 హుస్నాబాద్ ప్రతినిధి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు ఎల్లమ్మ చెరువు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ శ్రీమతి హైమావతి పర్యవేక్షించడం జరిగింది. చెరువుకట్ట పై జరుగుతున్న పనులను పరిశీలించి అధికారులకు తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు ఆదేశించడం అంతేకాకుండా పనులలో చెప్పడం జరిగితే కోరుకునేది లేదని అధికారులు కూడా పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఏదైనా లోపాలుంటే తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున్ ఏఈ మహేష్ మరియు తదితరులు ఉన్నారు.




## ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలు విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి

### డివైఎఫ్ఐ హుజూర్ నగర్ పట్టణ కమిటీ డిమాండ్

హుజూర్ నగర్ జూన్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి) హుజూర్ నగర్ పట్టణంలోని అన్ని ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలకు లోబడి పనిచేయాలని డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక విద్యా సంస్థల యాజమాన్యాలకు వినతిపత్రం అందజేశారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులను నియమించాలని, ఫిట్నెస్ కలిగిన బస్సులను మాత్రమే నడిపించాలని,అగ్ని ప్రమాదాలు కాకుండా సేఫ్టీ మెజెర్మెంట్స్ ఏర్పాటు చేసుకోవాలని,స్కూల్ యూనిఫామ్, షూస్,టై,ఐడి కార్డు పేరుతో చేసే అడ్డగోలు దందా మరియు అడ్మిషన్ ఫీజుల రూపంలో వేల రూపాయల అక్రమ వసూళ్ళను నిలిపివేయాలని ప్రైవేట్, కార్పొరేట్, పాఠశాలలో విద్యా హక్కు చట్టాన్ని అమలు చేసి ఈ పరిసర ప్రాంతాల్లో ఉన్న పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు 25% ఉచితంగా విద్యను అందించాలని వినతిపత్రం ద్వారా డిమాండ్ చేశారు. అధిక ఫీజులా దందాని అపకపోతే డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు ఇందిరాల నరేష్, కార్యదర్శి మీసాల వీరబాబు సభ్యులు రామాల అనిల్, నక్కిన బోయిన శంకర్, గోపి, రాము, జడ రవి,సాయి తదితరులు పాల్గొన్నారు.




## ఉచిత కేన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్సా శిబిరములు కరపత్రాలు, బ్యానర్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 19: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్, వికాస తరంగిణి భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఎస్ఆర్ఎఐ వాసవి అసోసియేషన్ యుఎస్ఏ వారి సహకారంతో ఉచిత కేన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్సా శిబిరములు నిర్వహించబడుచున్నవి. ఈ ఆరోగ్య శిబిరముల గురించి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తన కార్యాలయంలో కరపత్రములు, బ్యానర్లు గురువారం విడుదల చేసినారు. ఈ ఆరోగ్య శిబిరము భద్రాచలంలోని మారుతి నర్సింగ్ నర్సింగ్ కాలేజి, భద్రాచలం నందు ది.29.06.2025న ఆదివారం మరియు 30.06.2025న సోమవారం దుమ్ముగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించబడునని తెలిపినారు. ఈ శిబిరములో కేన్సర్ లక్షణాలు గల వారికి ప్రఖ్యాతి చెందిన కేన్సర్ వ్యాధి చికిత్సలో నిపుణులైన యంఎన్ జె కేన్సర్ ఆసుపత్రి హైదరాబాద్ 1000 పడకల ఆసుపత్రి వారి బృందముతో పాటు భద్రాచలంకు చెందిన స్త్రీల వైద్య నిపుణురాలు డా.వి. జయభారతి, సర్జికల్ ఆంకాలజిస్టు యం. మధుమోహన్ రెడ్డి నిపుణులైన వైద్యులచే నిర్వహించబడును. ఈ శిబిరములో ఉచితంగా పరీక్షలు చేసి ఆరోగ్యశ్రీ ఉన్న వారికి ఆ పథకం ద్వారా ఉచితంగా వైద్య సేవలందించబడునని, ఈ శిబిరం నిర్వహించుటకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సహకారం, సలహాలతో నిర్వహించబడుతుందని రెడ్ క్రాస్ జిల్లా కో-ఆర్డినేటర్ ?ఎస్.ఎల్.కాంతారావు వారికి ధన్యవాదాలు తెలిపినారు. ఈ సదాకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగపర్చుకొనగలరని రెడ్ క్రాస్ జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్.ఎల్.కాంతారావు, వై. సూర్యనారాయణ, ఎ.జగదీష్, బి. రాజారెడ్డి, బి. సుబ్బరాజు, యం.మోహన్రావు, వి.కామేశ్వరరావు, జివివి సుదర్శన్ రావు, గట్టు వెంకటాచారి, పి. రాజశేఖర్, లయన్ కమలా రాజశేఖర్, పాకాల దుర్గా ప్రసాద్, భాను ప్రసాద్ కోరినారు.

## శివనగర్లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 19 కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను శివనగర్ అంగన్వాడీ (అండర్ బ్రిడ్జి )కేంద్రంలో కాంగ్రెస్ లీగల్ సెల్ వరంగల్ జిల్లా చైర్మన్ శామంతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పిల్లలు గర్భిణీల మధ్య కేక్ కట్ చేసి, పండ్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమం లో జిల్లా మహిళా నాయకురాలు రావుల విజయ రాంచందర్, రాధిక,నాయకులు పట్టూరి సుధాకర్, తిరునగిరి వెంకన్న, తొగరు కృష్ణ, రాజు, శ్రీధర్, మధు, అంగన్వాడీ కేంద్రం నిర్వాహకులు వాణిశ్రీ, ఉమాదేవి,నిర్మల,అనూష,ఇశ్రాల్ తదితరులు పాల్గొన్నారు.